
జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి వార్త సంచలనం








హైదరబాద్ , విజయవాడ | సంపుటి : 01 సంచిక : 79 | శుక్రవారం , ఏప్రిల్ 24 , 2026 , | పేజీలు -8 | వెల : 2 /-





- కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దు
- కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరి చర్యలు
- సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం
- మంత్రుల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపు
- వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు
- సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి

# ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు

**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు జరుపనుంది. కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దని కేబినేట్ విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరిచర్యలు తీసుకోవాలని, న్యాయనిపుణులతో సంప్రదించాలని, సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపునకు ఉపయోగించాలని నిర్ణయించారు. వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు చేయనున్నారు. సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాల వివరాలు మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి శ్రీహరిలు వెల్లడించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో కీలకంగా చర్చ జరిగింది. సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని స్పష్టం చేసిన ఆయన.. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో నేడు కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రుల కమిటీతో చర్చలకు రావాలని కార్మిక సంఘాలకు పిలుపు నిచ్చింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రుల బృందం కార్మిక సంఘాలతో భేటీ మిగతా2లో...

## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో
# భాజపాదే విజయం


**మే4న రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతాం**

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడం విశేషం**



**కోల్‌కతా,ఏప్రిల్ 23 :** బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది. బెంగాల్‌లో కూడా మే 4న భాజపా చరిత్ర సృష్టించనుంది. ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝాల్‌ముఢీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝాల్‌ముఢీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో మిగతా2లో...

**నదియాలో జరిగిన**




## ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- అదుపుతప్పి ముందున్న వాహనాలను ఢీకొన్న ట్రక్కు
- వాహనాలు ఢీకొనడంతో మంటలు
- చెలరేగి 11మంది సజీవ దహనం

## రాహుల్‌తో పిసిసి చీఫ్ భేటీ

- రాష్ట్రంలో తాజా రాజకీయాలపై వివరణ
- పార్టీ సంస్థాగత నిర్మాణపైనా చర్చ
- నామినేటెడ్ పదవులు, బిసి కులగణనపై ప్రస్తావన




# పోలింగ్ ప్రశాంతం

● తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో రికార్డు స్థాయిలో ఓటింగ్ ● బెంగాల్‌లో ఘర్షణలు.. పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్రిక్తం ● ఓటేసిన సినీతారలు, ప్రముఖులు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23 :**తమిళనాడు, పశ్చిమ బెంగాల్(తొలివిడత) అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. గతంతో పోల్చితే పశ్చిమబెంగాల్‌లో 91.35 శాతం నమోదైనట్టు ఎన్నికల సంఘం వెల్లడించింది. తమిళనాడులో 82.24శాతం పోలింగ్ నమోదైంది. చెన్నైలో 84.29 శాతం పోలింగ్ నమోదు కాగా బెంగాల్‌లోని దక్షిణ్ దినాజ్‌పూర్‌లో అత్యధికంగా 93.12శాతం పోలింగ్ నమోదైనట్టు మిగతా2లో...

# ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్


- ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**గజ్వేల్,ఏప్రిల్ 23 :** సిద్దిపేట జిల్లా ములుగు మండలం తునికి బొల్లారం టీజీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ లోని 'ఆజాద్ - సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్,ఇన్నోవేషన్ సెంటర్'లో 7,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన 'ది ఎక్స్ క్లూజివ్ లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ బేకర్ హ్యూస్'ను గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. అమెరికాకు చెందిన గ్లోబల్ ఎనర్జీ టెక్నాలజీ కంపెనీ 'బేకర్ హ్యూస్'...ఆయిల్ ఫీల్డ్ సర్వీసెస్/ ఎక్విప్ మెంట్(వోఎఫ్ సీఈ), ఇండస్ట్రియల్ / ఎనర్జీ టెక్నాలజీ మిగతా2లో...

## హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లిసా గిల్

- అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు






## నేటినుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

- తిరిగి జూన్ 12న పాఠశాలలు ప్రారంభం
- ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి


**హైదరాబాద్,ఏప్రిల్ 23 :**తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవుల సందడి మొదలైంది. పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం 23తో ప్రస్తుత విద్యా సంవత్సరం అధికారికంగా ముగిసింది. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి విరామం ప్రారంభం కానుంది. ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం, ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు సెలవులు కొనసాగుతాయి. దాదాపు 50 రోజుల సుదీర్ఘ విరామం మిగతా2లో...

## కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్మేది..?

- హైకోర్టు తీర్పు పుణ్యం రేవంత్ రెడ్డిదే
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఊరట కలిగించింది హైకోర్టు కాదని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వమంటూ వ్యాఖ్యానించారు. గురువారంఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబంపై అనేక ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్ములేకే తమపై విమర్శలు చేస్తున్నారని మిగతా2లో...



## వర్సిటీలు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి: గవర్నర్

**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** విశ్వవిద్యాల యాలు కేవలం డిగ్రీలు అందించే కేంద్రాలుగా కాకుండా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సామర్థ్యం, పరిశోధన ఆధారిత వృద్ధిపై దృష్టి సారించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు. గురువారం లోక్‌భవన్‌లో వర్సిటీల వీసీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉపకులపతులు స్వయంగా తరగతులు బోధిస్తూ విద్యా నాయకత్వానికి ఆదర్శంగా నిలువాలని కోరారు. ప్రభుత్వం కోర్సుల రూపకల్పన, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి జాతీయ కార్యక్ర మాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. జాతీయ, మిగతా2లో...

## ఆర్టీసీ సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



శుక్రవారం, ఏప్రిల్ 24, 2026

తెహెల్కా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి వార్త సంచలనం



# బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడం కీలకమైన పరిణామం అన్నారు. పశ్చిబెంగాల్ లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ కి ఝల్మురి భయంకరమైన షాక్ ఇచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. టిఎంసి చొరబాటు దారులకు ఆశ్రయం కల్పించడం, మహా జంగల్ రాజ్ ను పోత్సహిస్తోందని మోడీ ఆరోపించారు. బెంగాల్ లో బిజెపి అధికారంలోకి వస్తే మతువా, నమశూద్ర వర్గాలకు ఆశ్రయం కల్పిస్తామని మోడీ కృష్ణానగర్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో హామీనిచచ్చారు.. ఈ ర్యాలీలో మోడీ ప్రసంగించారు. 'మీరు బిజెపి- ఎన్డిఎ విజయ పతాకాన్ని ఎగురవేయా లి. మే 4న బెంగాల్లో బిజెపి విజయోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేస్తారు. ఝల్మురిని కూడా అందజేస్తారు. ఝల్మురి కొంతమందికి పిడుగులాంటి షాక్ ఇచ్చింది. నేను ఝల్మురి తిన్నాను. కానీ ఆ ఝల్ (మసాలా) టిఎంసిని తాకింది' అని అన్నారు. బెంగాల్ ప్రజలు టిఎంసి పాలనను వ్యతిరేకిస్తున్నారు. 15 ఏళ్ల క్రితం కమ్యూనిస్టులను వ్యతిరేకించారు. ఇప్పుడు టిఎంసి జంగిల్ రాజ్ కి వ్యతిరేకంగా నిలబడ్డారు. దీనికి అణచివేతదారులు, అవినీతిపరులే జవాబుదారీగా ఉంటారు. మా మంత్రం సబ్కా సాథ్, సబ్కా వికాస్ అని మీకు తెలుసు. మే 4వ తేదీ తర్వాత పశ్చిమ బెంగాల్లో సుపరిపాలనకు కొత్త హామీ ప్రారంభం కానుందని అన్నారు. మతువా సమాజం, నమశ్రూద సమాజం, శరణార్థి కుటుంబాలు టిఎంసికి భయపడాల్సిన పనిలేదు. మీకు ఎవరు హానీ చేయలేరు. ఆశ్రయం, గౌరవం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ తాను అండగా నిలుస్తారని మోడీ హామీనిచ్చారు. బెంగాల్లో ఏర్పడే బిజెపి ప్రభుత్వం సిఎఎ కింద పౌరసత్వం మంజూరు చేసే పక్రియను వేగవంతం చేస్తోందని మోడీ అన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

కానుంది. ఈ క్రమంలోనే తెలంగాణ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మీడియా సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు. ఇకపోతే మంత్రులు, ఎమ్మెల్యేల వేతనాల్లో 50 శాతం రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాలని కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. అలాగే, సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కూడా నిర్ణయించినట్లు చెప్పారు. ఆర్టీసీ సమ్మెపై కేబినెట్లో సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. సమస్య పరిష్కారానికి ఐదుగురు మంత్రులతో కార్మిక సంఘాలతో చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. కార్మికులు క్షణికావేశానికి లోనుకావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, చర్చల ద్వారా పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అలాగే, రెవెన్యూ రిసోర్సెస్ కమిటీని ఏర్పాటు చేసినట్లు కూడా కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికులు తొందరపడొద్దని, డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. కార్మికులు ప్రాణాలు తీసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే, కార్మికులు సంయమనం పాటించాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సరైంది కాదని, ఆర్టీసీ కార్మికుల పాత్ర రాష్ట్ర సాధనలో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని ఆయన కోరారు. అలాగే, కేబినెట్ సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపైనా కూడా చర్చ జరిగింది. ఈ కేసులో సిబిఐ విచారణకు ఒత్తిడి తేవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇకపోతే గతంలో పదేండ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించి వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో పెట్టింది. తెలంగాణ ఏర్పడే నాటికి ఒక్క రూపాయి కూడా బకాయి లేదు. రిటైర్మెంట్ ఏజ్ పెంచటంతో పాటు రిటైరైన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకపోవటంతో రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. రాష్ట్ర మంత్రివర్గం ఈ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులు ఆఫీసుల చుట్టూ, సచివాలయం చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా వెంటనే వారికి ఇచ్చే బకాయిల చెల్లింపులకు తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి రూ.6,200 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సినవి రూ.8 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వీటిని వెంటనే ఇవ్వలేని పరిస్థితి ఉన్నప్పటికీ వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలన్నీ అన్వేషించి, అవసరమైన నిధులు సర్దుబాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అవసరమైతే తమ జీతాలు, ప్రజా ప్రతినిధులకు ఇచ్చే జీతాల నుంచి 50 శాతం రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే సర్దుబాటు చేయాలని మంత్రులందరూ ఉదారంగా ముందుకువచ్చారు. రిసోర్స్ మొబిలైజేషన్ సబ్ కమిటీ వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలు, బాధ్యులైన వారందరినీ పిలిచి చర్చలు జరపాలని, వీలైనంత తొందరగా ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వంద రోజుల్లోగా రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపు దిశగా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. పీఏసీఎస్ ఛైర్మన్లను రాబోయే రోజుల్లో నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేస్తాం. గచ్చిబౌలి స్టేడియాన్ని అభివృద్ధి చేసేందుకు టాటా సంస్థ అంగీకరించింది. ఈ స్టేడియంలోని 76 ఎకరాలను రూ.700 కోట్లతో అభివృద్ధి చేయనుందని తెలిపారు.

# కాళేశ్వరంపై సుప్రీం కోర్టులో అప్పీల్

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** కాళేశ్వరం ప్రాజెక్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాళేశ్వరం తీర్పును సవాలు చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని టీజీ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే న్యాయ విభాగంతో చర్చలు పూర్తయ్యాయని, తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై న్యాయస్థానంలో పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లోనూ, పాలనా వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు,





మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్కే జోషిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో పలు నిబంధనలు పాటించలేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో కమిషన్ నివేదిక ఆధారంగా ముందస్తు చర్యలు చేపట్టరాదని స్పష్టం చేసింది.

# నేటినుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత, జూన్ 12న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. సాధారణంగా ఏప్రిల్ నెలాఖరు వరకు తరగతులు నిర్వహించేవారు, కానీ ఈసారి ఎండలు తీవ్రమవుతుండటంతో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే సెలవులు ప్రకటించారు. విద్యా సంవత్సరం చివరి రోజైన గురువారంతో తరగతులు ముగియనుండటంతో, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఒక ముఖ్యమైన ఆదేశాన్ని జారీ చేసింది. అన్ని ప్రభుత్వ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు , కేజీబీవీలలో 'తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం' నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశాల్లో విద్యార్థుల ప్రగతి నివేదికలను అందజేయడమే కాకుండా.. వేసవి కాలాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో చర్చించారు. వరుస పరీక్షల ఒత్తిడి తర్వాత విద్యార్థులకు ఈ 50 రోజుల సెలవులు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే ఎండలు ఎక్కువగా ఉన్నందున, పిల్లలు బయట తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. మొత్తానికి సందడి, కేరింతల మధ్య పిల్లల వేసవి విడిది రేపటి నుంచే ప్రారంభం కాబోతోంది. అయితే ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లాలనుకున్న వారికి తీవ్రనిరాశ ఎదురయ్యింది. సమ్మెతో ఊళ్లకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. సమ్మె ముగిస్తేనే ఎక్కడికైనా వెళ్లడానికి అవకాశం ఉంటుంది.

# రాహుల్‌తో పిసిసి చీఫ్ భేటీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాహుల్‌కు టీపీసీసీ చీఫ్ వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో తాజా రాజకీయ అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. కాంగ్రెస్ ఆర్గనైజేషన్ కార్యక్రమాలు, డీసీసీ అధ్యక్షుల నియామకాలు, జిల్లా కమిటీలు, మండల కమిటీల నియామకాలను రాహుల్‌కు వివరించారు. తెలంగాణలో కులగణన సమాచారాన్ని ప్రకటించినట్లు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ రిజర్వేషన్లనూ జోడించాలని రాహుల్‌కు విజ్ఞప్తి చేశారు. రాబోయే ఏఐసీసీ జాతీయ ఓబీసీ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరారు. ఈ విజ్ఞప్తులకు రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధి బృందం నేడు ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసింది. ఈ బృందంలో రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సీనియర్ నేత వి. హనుమంతరావు కూడా ఉన్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరుపై ఈ సందర్భంగా కీలక చర్చలు జరిగాయి. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతిని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు ప్రజల్లోకి ఏ మేరకు వెళ్తున్నాయనే అంశంపై రాహుల్ ఆరా తీసినట్టు సమాచారం. ముఖ్యంగా సంస్థాగత వ్యవహారాలు, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే దిశగా మహేష్ కుమార్ గౌడ్ రాహుల్‌కు వివరణ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ భేటీలో బీసీ జనగణన ప్రధానాంశంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. 'బీసీ గణన చేస్తామని ప్రధాని మోదీ చెప్పారు, కానీ అది క్షేత్రస్థాయిలో అమలు కావాలి' అని రాహుల్ పేర్కొన్నట్టు సమాచారం. బీసీ మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌ను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. తెలంగాణలో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తీపి కబురు అందిస్తూ మహేష్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులను మే నెలలోగా భర్తీ చేస్తామని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు పూర్తయిందని, త్వరలోనే తుది నిర్ణయం వెలువడుతుందని తెలిపారు. రాహుల్ గాంధీతో భేటీ అత్యంత సంతృప్తికరంగా సాగిందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి రాహుల్ కొన్ని సూచనలు చేశారని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

# ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**లక్నో,ఏప్రిల్ 23 :** ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఒక ట్రక్కు అదుపుతప్పి పలు వాహనాలను ఢీకొట్టడంతో 11 మంది సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు లసోడా ప్రాంతం వైపు వెళుతున్న ఓ ట్రక్కు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో అది అదుపుతప్పి ముందువెళుతున్న కారును, కంటైనర్‌ను ఢీకొట్టింది. ఈ క్రమంలో కంటైనర్ దానిముందు ప్రయాణికులతో వెళుతున్న ఓ బొలేరును ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. దీంతో బొలేరోలోని 11 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకొని సజీవదహనం అయ్యారు. ఈ ప్రమాదానికి కారణమైన ట్రక్కు డ్రైవర్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక దళాలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చి.. డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతుల వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయని, ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తును కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రమాదం నేపథ్యంలో ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

# పోలింగ్ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. సాయంత్రం 6గంటలతో పోలింగ్ సమయం ముగియగా.. అప్పటికే క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అనుమతించారు.తమిళనాడులో 234 స్థానాలకు, పశ్చిమ బెంగాల్‌లో తొలివిడతలో భాగంగా 152 స్థానాలకు పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఉదయం 7గంటలకే పోలింగ్ ప్రారంభమైనప్పటికీ ఓటర్లు ఎండను సైతం లెక్క చేయకుండా భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలి గంటల్లోనే పలువురు ప్రముఖులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తన కుటుంబసభ్యులతో వచ్చి ఓటు వేశారు. సినీతారలు, ప్రముఖ రాజకీయ నాయకులు రజనీకాంత్, కమల్‌హాసన్, టీవీకే అధినేత విజయ్ తదితరులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. **పశ్చిమబెంగాల్‌లో అక్కడక్కడ ఉద్రిక్తతలు** పశ్చిమ బెంగాల్‌లోని పలు జిల్లాల్లో ఉద్రిక్తత, అశాంతి నెలకొన్నట్టు వార్తలు వచ్చాయి. ముర్షిదాబాద్‌లో టీఎంసీ కార్యకర్తలకు, ఏయూజేపీ వ్యవస్థాపకుడు హుమాయున్ కబీర్‌కు మధ్య ఘర్షణ జరిగింది.సిలిగురిలో టీఎంసీ, బీజేపీ కార్య కర్తల మధ్య వేర్వేరు ఘర్ష ణలు జరిగినట్టు సమా చారం. కుమార్ గంజ్‌లో తన పోలింగ్ ఏజెంట్లను పలు బూత్‌ల నుంచి తొల గించారని బీజేపీ అభ్యర్థి సువేందు సర్కార్ ఆరోపిం చారు.తనపై దాడి జరిగిం దనీ ఆయన పేర్కొన్నారు.

# హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లిసా గిల్

**అమరావతి,ఏప్రిల్ 23 :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా నియమితులైన జస్టిస్ లిసా గిల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ చరిత్రాత్మక మైలురాయి.. ఉన్నత న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించే దిశగా కీలక ముందడుగును సూచిస్తోందని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగ సంబంధిత విభిన్న కేసులను సమర్థంగా నిర్వహిస్తూ.. విశిష్టమైన, ఆదర్శప్రాయమైన న్యాయవృత్తిని నిర్మించుకున్నారని తెలిపారు. న్యాయం పట్ల నిబద్ధతతో గౌరవాన్ని సంపాదించుకున్నారని చెప్పారు. జస్టిస్ లిసా గిల్ పదవీకాలం విజయవంతంగా, స్ఫూర్తిదాయకంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా జస్టిస్ లిసా గిల్ నియమితులైన విషయం తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నియామకానికి ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ బుధవారం నోటిఫికేషన్ జారీచేసింది. సీజేగా జస్టిస్ లిసా గిల్ నియామకం ఈ నెల 25 నుంచి అమల్లోకి వస్తుందని అందులో పేర్కొంది. హైకోర్టు ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఈ నెల 24న పదవీ విరమణ చేయనున్నారు.

# ఆర్టీసీ సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత

**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** కార్మికుల పక్షాన ఉంటానని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఇద్దరే అంటూ వ్యాఖ్యానించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై ఆయన తీవ్రంగా స్పందిం చారు. ప్రభుత్వం అసలు సమస్యలు పక్కన పెట్టి కేబినెట్ అంటూ కాలయాపన చేస్తోందని మండిప డ్డారు. పీఆర్సీ మీద అప్పుడు కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని విమర్శించారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా బీజేపీ పార్టీ కార్యకర్తలు వారికి మద్దతుగా ఉంటారని తెలిపారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని.. లేదంటే బీజేపీ తరుఫున ఆందోళనలో పాల్గొంటామని అన్నారు. రేపు(శుక్రవారం) ఆర్టీసీ కార్మికు లతో ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

# కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్మేది..?

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. రెండేళ్లు ఫామ్‌హౌస్‌లో పడుకుని ఇప్పుడు మళ్లీ కేసీఆర్ మోటార్లకు మీటర్లు అంటు న్నారని కేంద్ర మంత్రి సెటైర్ విసిరారు. పదేళ్ల నుంచి అదే పాట పడుతున్న కేసీఆర్ ఒక్కరోజూ దాన్ని నిరూపించలేకపోయారని విమర్శించారు. మైక్ దొరికితే ఆయనంత మేధావి ఎవరూ లేరని కేసీఆర్ అనుకుంటారన్నారు. ఆర్టీసీ కార్మికులకు రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి న్యా యం చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క జీవోతో వాళ్ల సమస్యలు పరిష్కారం అయ్యేవని.. కానీ ఆర్టీసీ కార్మికులను రేవంత్ రెడ్డి ఇబ్బంది పెడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్

(మొదటి పేజీ తరువాయి)

(ఐఈటీ), టెక్నాలజీ / డిజిటల్ సొల్యూషన్స్ తదితర రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. తాజాగా ప్రారంభమైన ఈ యూనిట్ లో బేకర్ హ్యూస్.... ఇండస్ట్రియల్ / ఎనర్జీ టెక్నాలజీ విభాగానికి అవసరమైన హై ప్రెసిషన్ ఉత్పత్తులు తయారవుతాయి.కొత్తగా 230 హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్ కి ఉపాధి లభిస్తుంది. తయారీ రంగంలో 'మేడ్ ఇన్ తెలంగాణ' మరింత విశ్వవ్యాప్తం అవుతుంది.

# వర్సిటీలు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి: గవర్నర్

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను ఉన్నత విద్య, పరిశోధనలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఈ పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్, ఆయా వర్సిటీల వీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ శానిటేషన్ పనులపై ఆకస్మిక తనిఖీ చేసిన చైర్మన్ తం గళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్.





**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** భువనగిరి మున్సిపల్ శానిటేషన్ పనులపై ఆకస్మిక తనిఖీ చేసిన చైర్ పర్సన్ శ్రీ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్. ఈ సందర్భంగా చైర్ పర్సన్ హాజరు పట్టికను పరిశీలిం చిన తదుపరి క్షేత్రస్థాయిలో పర్య టించి కార్మికులు చేయుచున్న ప నులవివరములను అడిగితెలుసు కోవడం జరిగింది. సంబంధిత అధికారులకు తగిన సూచనలు సలహాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ శ్రీ వై కొండలరావు,సానిటరీ ఇన్స్ పెక్టర్,శానిటరీ జవాన్లు, సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** భువనగిరి నియోజకవర్గం పోచం పల్లి మండలంలోని జలల్పూర్ పోచంపల్లి,రేవనపల్లి,శివారెడ్డి గూ డెం,అలీ నగర్,జూలూరు గ్రామా ల్లో రాజూ,ఐకేపీ,మెప్మా ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రాలనుభువనగిరి ఎమ్మె ల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.రైతులు పండించిన ప్రతి గింజ ధా న్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగో లు చేస్తుందని స్పష్టం చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు త లెత్తకుండా సంబంధిత అన్ని శాఖ లు సమన్వయంతో పని చేయాల ని అధికారులకు ఆదేశించారు. ధాన్యంవిక్రయించిన రైతుల ఖాతా ల్లో 48 గంటలలోపే నేరుగా నగ దు జమ అయ్యేలా చర్యలు చేప ట్టినట్లు తెలిపారు.రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వాని కి ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొ న్నారు.ప్రభుత్వ పరిపాలనను ప్రస్తావిస్తూ లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో లో పాలు వెలుగులోకి వస్తున్నప్పటికీ, మాజీ మంత్రి కేటీఆర్,హరీష్ రా వు వంటి నాయకులు ఇప్పటికీ అసత్య ప్రచారం చేయడం దుర దృష్టకరమని అన్నారు.ప్రజల డ బ్బుతో నిర్మించిన ప్రాజెక్టుల విష యంలో బాధ్యతగా వ్యవహరిం చాల్సిన వారు అప్పట్లో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు.గత ప్రభుత్వ తప్పిదాల భారాన్ని ఇప్పుడు ప్రజలు మోస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా వాస్తవాలను అంగీక రించి ప్రజలకు క్షమాపణ చెప్పాల ని డిమాండ్ చేశారు.శివారెడ్డి గూడెం గ్రామంలో ఉప్పు నూతల వెంకటేష్--మాధవి దంప తుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజర య్యారు. ఈ సందర్భంగా కొత్త ఇంటిలో నివాసం ప్రారంభిస్తున్న కుటుంబానికి శుభాకాంక్షలు తెలి యజేసి, వారి కుటుంబం సుఖ

# నర్సంపేట డిపోలో ఆత్మహత్యకు పాల్పడిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదు అన్న మనస్తాపంతో నిప్పంటియించుకొగా, తోటి కార్మికులు వరంగల్ హాస్పిటల్ లో తరలించగా, తక్షణమే స్పందించి హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న శంకర్ గౌడ్ ను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారుఈ ఘటనపై ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందిస్తూశంకర్ గౌడ్ పరిస్థితిని ఆసుపత్రిలో చూస్తే దుఃఖం వచ్చింది.ఆర్టీసీ కార్మికులు శాంతి యుతంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పోలీసులను పెట్టి బస్సులు తిప్పుతుంది.ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు.కెసిఆర్ గారి ప్రభుత్వం లో ఆర్టిసి ప్రభుత్వంలో విలీనం చేసింది.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల మీద వివక్ష చూపుతుంది.ఇకపైన ఆర్టీసీ కార్మికుల మీద ఈగ వాలిన




కూడా ఊరుకునేది లేదుశంకర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి కార్మికుల సమ్మెకు బిఆర్ఎస్మద్దతు ఎల్లపుడు ఉంటుంది

# సర్కారు నిర్లక్ష్యంతోనే ఆర్టీసీ సమ్మె -ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

**ఎల్బీనగర్, ఏప్రిల్ 23,తెహెల్కాన్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**
ప్రభుత్వ మొండి వైఖరికీ నిరసనగా దిల్ సుఖ్ నగర్ సిటీ డిపో వద్ద ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఆమోదించి సమ్మె విరమింపజేయాలని కోరారు.ప్రభుత్వ నిర్లక్ష్యం బాధ్యత రహితం కారణంగానే ఉద్యోగులు సమ్మెకు దిగారన్నారు.కావున ప్రభుత్వం చొరవ తీసుకొని వారి కోరిక నెరవేర్చి సమ్మె విరమించెలా చూడాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బారాస పార్టీ యువ నాయకులు సొంటి చంద్రశేఖర్ రెడ్డి మరియు ఆర్టీసీ యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.సర్కారు నిర్లక్ష్యంతోనే ఆర్టీసీ సమ్మె.ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ప్రభుత్వ మొండి వైఖరికీ నిరసనగా దిల్ సుఖ్ నగర్ సిటీ డిపో వద్ద ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఆమోదించి సమ్మె విరమింపజేయాలని కోరారు.ప్రభుత్వ నిర్లక్ష్యం బాధ్యత రహితం కారణంగానే ఉద్యోగులు సమ్మెకు దిగారన్నారు.కావున ప్రభుత్వం చొరవ తీసుకొని వారి కోరిక నెరవేర్చి సమ్మె విరమించెలా చూడాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బారాస పార్టీ యువ నాయకులు సొంటి చంద్రశేఖర్ రెడ్డి మరియు ఆర్టీసీ యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు: రాంచందర్ రావు




**హైదరాబాద్, ఏప్రిల్ 23:** తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పందించారు. ప్రభుత్వం అసలు సమస్యలు పక్కన పెట్టి కేబినెట్ అంటూ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. పీఆర్సీ మీద అప్పుడు కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని విమర్శించారు. కార్మికుల పక్షాన ఉంటానని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఇద్దరే అంటూ వ్యాఖ్యానించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని రాంచందర్ రావు స్పష్టం చేశారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా బీజేపీ పార్టీ కార్యకర్తలు వారికి మద్దతుగా ఉంటారని తెలిపారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని.. లేదంటే బీజేపీ తరుపున ఆందోళనలో పాల్గొంటామని అన్నారు. రేపు(శుక్రవారం) ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు డిమాండ్ చేశారు..

# శ్రీమఠం లో గురువారం పూజలు



**మంత్రాలయం తెహెల్కా న్యూస్:** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర మఠంలో వైశాఖ మాసం గురువారం సందర్భంగా శ్రీమఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలో విశేషంగా పూజలను నిర్వహించారు. ముందుగా శ్రీరాఘవేంద్ర స్వామి మూల బృందావనంకు ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చనాల నడుమ, పాలు, పెరుగు, తేనె కొబ్బరి నీరు వంటి వివిధ రకాల పళ్ళ రసాల ద్రవ్యాలతో విశేష పంచామృతాభిషేకంను నిర్వహించి, దూప దీప నివేదనలు సమర్పించారు.అనంతరం సంస్థాన పూజల్లో భాగంగా పూర్ణ బోధ మండపంలో శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామీజీ, శ్రీ మూలరాముల విగ్రహాలకు విశేష పూజలను నిర్వహించి కర్పూర హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసిన వైసీపీ నాయకుడు... బొంబాయి శివ



**మంత్రాలయం తెహెల్కాన్యూస్:** జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన స్థానిక మంత్రాలయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో చదివే విద్యార్థులకు నాగయ్య, వినయ్, నరసింహులు రాఘవేంద్రలకు మంత్రాలయంలో సేవా భావంలో ముందు ఉండే వైసీపీ నాయకుడు బొంబాయి శివ తన వంతుగా విద్యార్థులకు ప్రయాణ ఖర్చుల నిమిత్తం 5 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో విజయం సాధించి గ్రామానికి, మండలానికి ,రాష్ట్రానికి అదేవిధంగా దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. ఎంపికైన విద్యార్థులు చిరు సన్మానంగా శాలువా, పూలమాలతో బొంబాయి శివను సత్కరించడం జరిగింది.

# శ్రీ మఠంలో వీరశైవ లింగాయత్ చైర్ పర్సన్




**మంత్రాలయం తెహెల్కా న్యూస్ :** మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ తుల్జాపూర్ స్వప్న మంత్రాలయంకు వచ్చారు. ఆమెకు వీరశైవ లింగాయత్ జంగమహేశ్వర్లు స్వాగతం పలికారు. అనంతరం మంచాలమ్మ దేవిని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.పాత ఊరిలోని శ్రీ రామలింగేశ్వరుడికి జలాభిషేకం చేసి, దర్శనం చేసుకున్నారు.లింగాయతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సంఘం పెద్దలు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. వారి వెంట శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యురాలు సుజాత , ఆడిటర్ శంకర్, మాంచాలమ్మ పూజారి చంద్ర గౌడ్, టెంకాయల బసవరాజ్, పాండు, బండి మల్లి, బిచ్చల రమేష్, పరమేష్ గౌడ్, తెలుగుదేశం పార్టీ సాధికార కమిటీ సభ్యుడు కన్నె జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# దళారులని నమ్మి మోసపోవద్దు

- రైతులకు మద్దతు ధర కలిపిస్తాం.
- వ్యవసాయ కమిటీ చైర్మన్ శ్రీ రేఖ బాబు రావ్.



**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** బొల్లేపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఏ ర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేం ద్రాని మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖాబాబురావు ప్రారంభించారు. ఈ కార్యకమంలో 8వ వార్డ్ మెంబ ర్ సందెల మహేష్,యూత్ కాంగ్రె స్ మండల అధ్యక్షులు కనుకుంట్ల కొండల్,గ్రామశాఖఅధ్యక్షులు ము క్కిడి బాలయ్య,రెడ్డిసంఘం అధ్య క్షులు జిట్టా కృష్ణ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ పినపురాల సమయ్య, కుర్మా సంఘం అధ్యక్షులు మాదా సత్యనారాయణ,సరికొండ లక్ష్మ య్య,ఉదారి శంకరయ్య,గుండు కృష్ణ,మద్ది బాల రెడ్డి,కొత్తపల్లి శేఖ ర్,గండికోట యాదయ్య,గండికో ట కృష్ణయ్య,కనుకుంట్ల వెంకటేష్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి: డాక్టర్ మెతుకు ఆనంద్





**వికారాబాద్:** వికారాబాద్ బస్ డిపో ఎదురుగ సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపిన వికారాబాద్ జిల్లా దీ=హా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం.

గతంలో కేసీఆర్ గారు ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తే దానిని ఇప్పటిదాకా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుంది.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి.ఆర్టీసీ కార్మికులను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలనే కార్మికులు అడుగుతున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా డ్రైవర్ మరియు కండక్టర్ల మీద తీవ్రంగా ఒత్తిడి పెరిగింది. కార్మికుల సమ్మెతో కాంట్రాక్ట్ డ్రైవర్లను తీసుకుని ప్రజల ప్రాణాలు గాలిలో దీపంలా మార్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్ లో ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. మరి తెలంగాణలో ఎందుకు ఆలస్యం జరుగుతుంది?ఆర్టీసీ సమ్మెతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చి సమ్మె విరమింప చేయాలి. బిఆర్ఎస్ పార్టీ తరుపున ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా ఉంటామన్నారు. ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపిన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారితో పాటు దీ=హా పార్టీ నాయకులను అరెస్ట్ చేసి ధారూర్ పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు. ఈ కార్యక్రమంలో దీజ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ గారు మరియు వికా రాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహేశ్వరం ఆర్టీసీ డిపో వద్ద రెండో రోజు ఉద్రిక్తత.. సమ్మెకు బీజేపీ మద్దతు



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 23 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం ఆర్టీసీ డిపో వద్ద సమ్మె రెండో రోజు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఆర్టీసీ కార్మికులు సమ్మె కొనసాగిస్తుండగా,ప్రభుత్వం ప్రైవేట్ డ్రైవర్లతో బస్సులు నడిపించే ప్రయత్నం చేయడంతో కార్మికులు ఆగ్రహానికి గురయ్యారు. బస్సులను అడ్డుకోవడానికి కార్మికులు ప్రయత్నించగా,అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కొంతసేపు డిపో పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొంది. అనుభవం లేని ప్రైవేట్ డ్రైవర్లను తీసుకువచ్చి బస్సులు నడపాలని డిపో మేనేజ్‌మెంట్ ప్రయత్నించిందని జేఏసీ నాయకులు ఆరోపించారు. ఈ క్రమంలో చోటుచేసుకున్న తొక్కిసలాటలో కొంతమంది కార్మికులు గాయపడినట్లు సమాచారం. ఆర్టీసీ సమ్మెకు బీజేపీ నాయకులు,జేఏసీ నాయకులు మద్దతు ప్రకటించగా,పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు భారీగా మోహరించారు.

# మాట నిలబెట్టుకున్న సర్పంచ్ వినోద్ రాథోడ్ -- మొదటి ఏడాదికే రూ.2.25 లక్షల టాక్స్ చెల్లింపు



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 23 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ తన ఎన్నికల హామీని నిలబెట్టుకుంటూ గ్రామ ప్రజలకు ఇంటి పన్ను నుంచి ఉపశమనం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పడమటి తండా మరియు ఎన్టీఆర్ తండా గ్రామాల ప్రజలకు ఐదు సంవత్సరాల పాటు ఇంటి పన్నును తానే చెల్లిస్తానని హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఈ క్రమంలో మొదటి సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నుగా రూ. 2 లక్షల 25 వేల మొత్తాన్ని ఇప్పటికే చెల్లించినట్లు వెల్లడించారు.తన పదవిలో ఉన్నంతకాలం గ్రామ ప్రజలకు ఇంటి పన్ను భారం లేకుండా చూస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు నాయక్,వార్డు సభ్యులు శ్రీను,బాబులాల్,సేవ్య,రమేష్నాయక్, బుజ్జి,లక్ష్మణ్,సురేష్,భాస్కర్,మోహన్,హరిచంద్,శ్రీకాంత్, మధు తదితరులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి దివాకర్ మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల ఆశలకు కన్నీళ్లు

- మహిళల హక్కులను నిర్లక్ష్యం చేసే ఏ శక్తినైనా ఎదుర్కొంటాం
-- మాజీ కార్పొరేటర్ చింతల అరుణ యాదవ్.



**ఎల్బీనగర్,నాగోల్,ఏప్రిల్ 23,తెహెల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** మహిళా రిజర్వేషన్ అంశంపై కాంగ్రెస్ పార్టీ ప్రదర్శిస్తున్న ద్వంద్వ వైఖరిని ఖండిస్తూ, మహిళల గౌరవం మరియు రాజకీయ హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించిన “మహిళా ఆగ్రహ యాత్ర” ఘనంగా జరిగింది. జిహెచ్ఎంసి కార్యాలయం నుండి ఇందిరా పార్క్ వరకు సాగిన ఈ యాత్రలో నాగోల్ డివిజన్ నుండి మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ విధానాలపై తమ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.నాగోల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు ఒక గొప్ప శక్తిగా ఏకమై ర్యాలీగా బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ,మహిళా రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ పదేపదే మాట మార్చుతూ మహిళలను మోసం చేస్తోందని, మహిళా సాధికారతకు అవరోధంగా మారిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై తీవ్రంగా మండిపడుతూ, మహిళల హక్కులను నిర్లక్ష్యం చేసే ఏ శక్తినైనా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కొంటామని హెచ్చరించారు. మహిళా శక్తి ఏకమైతే దేశ రాజకీయ దిశను మార్చగలదని వారు పేర్కొన్నారు. ఈ యాత్ర మహిళల ఆత్మగౌరవాన్ని, వారి రాజకీయ హక్కులపై ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తూ, సమాజానికి ఒక స్పష్టమైన సందేశాన్ని అందించింది -- మహిళల హక్కులను ఎవరూ అణగదొక్కలేరు. ఈ ఆగ్రహ యాత్రలో బీజేపీ సీనియర్ నాయకులు, మహిళా మోర్చా నాయకులు, బీజేవైఎం ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు వివిధ వర్గాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళలకు న్యాయం జరిగే వరకు, వారికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం లభించే వరకు పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు.

# తెలంగాణ అంబేద్కర్ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా డప్పు వినోద్ కుమార్ నియామకం



**ఎల్బీనగర్, నాగోల్, ఏప్రిల్ 23, తేహెల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** తెలంగాణ అంబేద్కర్ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా నాగోల్ కు చెందిన డప్పు వినోద్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి, మహిళా అధ్యక్షురాలు దాసరి మమత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల జంగయ్యలు గురువారం నాచారంలోని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో డప్పు వినోద్ కుమార్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలోనూ, దళిత, బహుజన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడటంలోనూ వినోద్ కుమార్ ముందున్నారని కొనియాడారు. ఆయన నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తెలంగాణ అంబేద్కర్ సంఘం బలోపేతానికి ఆయన కృషి చేస్తారని ఆకాంక్షించారు. గ్రేటర్ హైదరాబాద్ నగర అధ్యక్షులు బాధ్యత లు స్వీకరించిన డప్పు వినోద్ కుమార్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో కమిటీల ఏర్పాటు, సభ్యత్వ నమో చేస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన, విద్యార్థి, యువజన విభాగాల బలోపేతం చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ హరి కి రాష్ట్ర కమిటీకి డప్పు వినోద్ కుమార్ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బహుజన రాజ్యాధికారం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తానని ఆయన ప్రకటించారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొని వినోద్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డప్పు నరసింహ రాజు, కాటపాక రవి, రాజేష్ పాల్గొన్నారు..

# పీసీ ఘోష్ కమిషన్ కాదు.. పీసీసీ కమిషన్.. హైకోర్టు తీర్పుతోనైనా సిగ్గు తెచ్చుకో రేవంత్ రెడ్డి..!

**మునిపల్లి, ఏప్రిల్ 23 :** కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా కేసీఆర్, హరీశ్ రావుపై చర్యలు వద్దంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుతోనైనా సీఎం రేవంత్ రెడ్డి సిగ్గు తెచ్చుకోవాలని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. గురువారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ శివారులోని శ్రీ సాయి గార్డెన్‌లో స్థానిక విలేకరులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుతోపాటు అధికారులపై వేసింది పీసీ ఘోష్ కమిషన్ కాదు.. టీపీసీసీ కమిషన్ అని పేర్కొన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదిక




ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హై కోర్టు ఆదేశించడం శుభపరిణామని ఆయని వెల్లడించారు. ఘోష్ కమిషన్ ఎలాంటి నిబంధనలు పాటించకుండా పీసీసీ కమిషన్‌గా వ్యవహరించిందని క్రాంతి కిరణ్ విమర్శించారు. కాళేశ్వరం కుంగిందని ముందస్తుగా నోటీసు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన చెప్పారు. హైకోర్టు తీర్పుతో కేసీఆర్, హరీష్ రావుతో పాటు ప్రాజెక్టు కుంగి పోయిందని చెప్పడం రాజకీయ కుట్ర అని రేవంత్‌పై ఆయన మండిపడ్డారు. హైకోర్టు తీర్పుతో రాజకీయ లబ్ది కోసమే పీసీ ఘోష్ కమిషన్ పేరుతో ప్రభుత్వం నాటకం ఆడిందనే విషయం తేలిపోయిందని ఆయన పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గారి చేతులమీదుగా ఘనంగా "యూవి ఫిట్నెస్" ప్రారంభం





**రంగారెడ్డి నగర్ :** ఈరోజు 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ శివాజీ విగ్రహం వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన "యూవి ఫిట్నెస్" ను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నేటి బిజీ లైఫ్ లో శారీరక దృఢత్వం ఎంతో అవసరమని, శారీరక దృఢత్వం పెంపొందించడంలో ఫిట్నెస్ స్టూడియో లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు గౌసుద్దీన్, రవి, సంతోష్, యాదిరెడ్డి, సురేష్, వెంకటేష్, మాధవరెడ్డి, అబ్దుల్ రహీం, క్రాంతి యాదవ్, ఓంకార్ రెడ్డి, కార్తిక్ గౌడ్, సతీష్ గట్టొజీ, కొండా శ్రీను, ఎర్వ సాయి, అలావుద్దీన్, రమ్మీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేస్తానని బెదిరించడం శ్రీ మఠం కుతగదు

**- ప్రభుత్వ విద్యాసంస్థలు, కార్యాలయాను కాపాడాలి**
**-మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ ,రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు , బి. లక్ష్మన్న**






**మంత్రాలయం తెహెల్కా న్యూస్ :-** మండల కేంద్రమైన మంత్రాలయం లోని అంగన్వాడి స్కూలు, ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేస్తానని బెదిరించడం రాఘవేంద్ర స్వామి మఠం యాజమాన్యానికి తగదని మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ , రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బి లక్ష్మన్న అన్నారు. గురువారం మంత్రాలయంలో ప్రభుత్వ కార్యాలయాలు , అంగన్వాడీ స్కూలను కాపాడాలన్ని జనసేన పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ముందుగా తహశీల్దార్ కార్యాలయం నుండి రాఘవేంద్ర కూడలి మీదుగా రాఘవేంద్రస్వామి మఠం ముఖద్వారం వరకు జనసేన పార్టీ నాయకులు , పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ చేసి , రాఘవేంద్ర కూడలిలో మానహారం నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయం లోని పరిసర ప్రాంతాలలో రాఘవేంద్ర స్వామి మఠం భూములే ఉన్నాయని , ఇక్కడ ప్రభుత్వ కార్యాలయాలు అయితేనేమి, అంగన్వాడి స్కూల్స్ అయితేనేమి పక్క భవనాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. ఈరోజు శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం యాజమాన్యం అంగన్వాడి స్కూలుకు, ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేస్తామని వారిని బెదిరించడం జరిగింది ,రాఘవేంద్ర స్వామి మఠం యాజమాన్యం ప్రజలకు మంచి చేయాలి కానీ ఇలా ఉన్న వాటిని ఖాళీ చేసి పొమ్మని చెప్పడం సబబుకాదన్నారు. సంస్కృత పాఠశాల ఎదురుగా పశువుల ఆసుపత్రి ఉండేదని ,దానిని కూడా తొలగించారని , ఎంఈఓ కార్యాలయాన్ని కూడా రాఘవేంద్ర స్వామి మఠం యాజమాన్యం వారు ఖాళీ చేయండి లేదా ఆఫీస్ కు తాళాలు ఇస్తాము అని చెప్పడం జరిగిందని , మంత్రాలయం గ్రామ ప్రజల యొక్క బాగోగులు చూసి, ప్రజల కొరకు, స్కూల్ విద్యార్థుల కోసం ,కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అంగన్వాడి బడిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత రాఘవేంద్ర స్వామి మఠం యాజమాన్యంపై ఉందని ఆయన గుర్తు చేశారు. మంత్రాలయంలో లా అండ్ ఆర్డర్ గాని, అభివృద్ధి కార్యక్రమాలు గాని పరిరక్షించాల్సిన బాధ్యత రాఘవేంద్ర స్వామి మఠం యాజమాన్యానికి ఉందని వారికి మీ ద్వారా విన్నవించుకుంటున్నానని సమావేశంలో తెలిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ప్రభుత్వ సంస్థలు కాపాడాలన్ని డిమాండ్లు కూడిన వినతిపత్రాన్ని ఆర్ఐ జనార్దన్ రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పెద్దకడూబురు మండల అధ్యక్షులు జి బజార్ అప్ప, కోసిగి జనసేన పార్టీ మండల అధ్యక్షులు సి వీరారెడ్డి, మంత్రాలయం జనసేన పార్టీ మండల అధ్యక్షులు బివి రవిచంద్ర, చంద్ర, నాగరాజ్, భీమన్న, రంగస్వామి, రమేష్, రామాంజి, మహేష్, జగదీష్, నరసన్న, నారాయణ, రాగు, గిడ్డయ్య, ఏసోబు, ఈరన్న,హనుమన్న, లింగప్ప, పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకు బీజేపీ 33% చట్ట సభలలో రిజర్వేషన్‌కు బిల్లు పెడితే అడ్డు పడ్డ కాంగ్రెస్ -- వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాలని మహిళలకు పిలుపు ఇచ్చిన బీజేపీ





**ర్యాలీలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

లిబర్టీ ఏవి కాలేజ్ నుండి ఇంద్రా పార్క్ వరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహిళ అక్రోశ ర్యాలీ భారీగా నిర్వహించబడింది. రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు గారి అధ్యక్షతన జరిగిన ఈ ర్యాలీ అనంతరం బహిరంగ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, డాక్టర్ లక్ష్మణ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పెద్దఎత్తున మహిళలు ర్యాలీలో పాల్గొని తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, మహిళల సాధికారత కోసం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 33 శాతం రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి ప్రతిపక్ష పార్టీలు అడ్డుకోవడం మహిళలపై అన్యాయం అని తీవ్రంగా విమర్శించారు. మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంలో విఫలమవుతున్న ఈ పార్టీలకు గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చిందని, రాబోయే రోజుల్లో ప్రజలే తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు. అదేవిధంగా, పార్లమెంట్ మరియు అసెంబ్లీ సీట్ల పెంపును అడ్డుకోవడం ద్వారా దేశ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న ప్రతిపక్షాల వైఖరిని ఖండించారు. ఎస్సీ, ఎస్టీ మరియు యువతకు రాజకీయ అవకాశాలను నిరోధిస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాలను తీవ్రంగా విమర్శించారు. దక్షిణ భారతం--ఉత్తర భారతం అనే విభజన రాజకీయాలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, స్టాలిన్ వంటి నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, ఎన్వీ సుభాష్, సంగప్ప తదితరులు పాల్గొన్నారు. మహిళానాయకత్వంలో పెద్దఎత్తున మహిళలు నిరసన వ్యక్తం చేశారు.

# రామకృష్ణారెడ్డి సేవలను స్మరించిన అందెల శ్రీరాములు

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 23 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్ బదంగ్‌పేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ క్లస్టర్-1 అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి దశదినకర్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై, రామకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు,వివిధ డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు మరియు మోర్చాల నాయకులు పాల్గొని రామకృష్ణారెడ్డి సేవలను స్మరించారు.



# బెట్టింగ్‌లో రూ.26 లక్షల నష్టం - అప్పులు తీర్చేందుకు అంతర్రాష్ట్ర దొంగావతారం



**హైదరాబాద్** హైటెక్‌సిటీలోని ఓ ఆసుపత్రిలో వైద్యురాలు ఆమె. రాత్రి అనంతపురంలో ఓ ప్రైవేట్ ట్రావెల్స్ స్లీపర్ బస్సు ఎక్కారు. తెల్లారేసరికి హైదరాబాద్ చేరుకున్నారు. కానీ బ్యాగ్‌లో ఉండాల్సిన విలువైన ఆభరణాలు మాయం అయ్యాయి. పోలీస్ కంప్లైంట్ ఇస్తే నిందితుడు కడపలో ఉన్నట్లు తెలిసింది. అసలు అనంతపురం బస్సులో జరిగిన చోరీకి కడపలో ఉన్న నిందితుడికి సంబంధమేంటి? చివరికి బాధితురాలికి న్యాయం జరిగిందా20 తులాల బంగారు ఆభరణాలు చోరీ : అనంతపురం నుంచి ఓ ప్రైవేట్ ట్రావెల్స్? బస్సులో ఏప్రిల్? 13 ఉదయం హైదరాబాద్ ఎంజీబీఎస్ వచ్చిన ప్రయాణికురాలు తీవ్ర ఆందోళనకు గురైంది. ఆమె బ్యాగులో ఉండాల్సిన దాదాపు 20 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించింది. వెంటనే బాధితురాలు అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణ చేపట్టిన పోలీసులు ఏప్రిల్ 12న రాత్రి అనంతపురంలో అదే బస్సు ఎక్కిన శివారెడ్డి అనే వ్యక్తి బంగారం ఆభరణాలు చోరీ చేసినట్లు గుర్తించారు. నిందితుడి కదలికలను గమనిస్తూ ఏప్రిల్ 20న కడప జిల్లా చిన్నచౌక్ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలని బ్యాగు నుంచి నిందితుడు ఆభరణాలను ఎలా చోరీ చేశాడో పోలీసులు పూసగుచ్చినట్లు వివరించారు."కడప సమీపంలో దిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర నిందితుడిని మేము అదుపులోకి తీసుకున్నాం. నిందితుడి ఇంట్లో తనిఖీలు చేయగా మొత్తం 17 తులాల బంగారు ఆభరణాలు లభించడం జరిగింది. ఫిర్యాదులో 20 తులాలు అని చెప్పగా, అక్కడ దొరికింది 17 తులాలు మాత్రమే. గతంలో ఈ నిందితుడిపై ఏడు కేసులు నమోదయ్యాయి. అతడిపై ఆంధ్రప్రదేశ్?లో కూడా కేసులు ఉన్నాయి. అందులో మొదటి కేసు తెలంగాణలో రాష్ట్రంలో ఉంది" - చంద్రమోహన్, గోల్కొండ జోన్ డీసీపీఐపీఎల్ బెట్టింగ్‌లో నష్టపోయి ఇప్పుడు దొంగగా : ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా బుధవారపేటకు చెందిన అన్నారెడ్డి వెంకట శివారెడ్డి ఓ సూపర్ మార్కెట్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేసేవాడు. వచ్చే జీతం విలాసాలకు సరిపోకపోవడంతో తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో ఐపీఎల్ బెట్టింగ్‌లు మొదలుపెట్టాడు. ఆ మాయలో పడి భారీగా డబ్బు నష్టపోయి, అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. ఈ అప్పులు తీర్చేందుకు దొంగతనాలను ఎంచుకున్నాడు. ఇందులో భాగంగానే అనంతపురం నుంచి హైదరాబాద్ వస్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో చోరీకి ప్రణాళికను రచించాడు. నిందితుడు విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి.. మద్యానికి, ఐపీఎల్ బెట్టింగ్‌లకు బానిసయ్యాడని పోలీసులు గుర్తించారు. నిందితుడిపై ఏపీలో 7 కేసులు ఉన్నట్లు వెల్లడించారు. 2009 నుంచి శివారెడ్డి వరుసగా నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. నిందితుడు శివారెడ్డి ఇప్పటివరకూ బెట్టింగ్ ద్వారా దాదాపు 26 లక్షలు పోగొట్టుకున్నట్లు పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చింది."ఇద్దరూ మీనా బస్సు ట్రావెల్స్?లో ప్రయాణం చేయడం ద్వారా వారి సీటు నంబర్ ద్వారా లోకల్ ఇన్‌పుట్ ద్వారా మరింత సమాచారం తీసుకున్నాం. అలాగే సీసీ ఫుటేజ్‌ని కూడా పరిశీలించగా నిందితుడు అనంతపురంలో మీనా ట్రావెల్స్?లో బస్సు ఎక్కాడు. వెళ్లి బ్యాక్‌సైడ్ కూర్చున్నాడు. అందరూ పడుకున్న సమయంలో విక్టిమ్? సీటు దగ్గరకు వచ్చేసి ఆ హ్యాండ్‌బ్యాగ్‌లో ఉన్న చిన్న పర్సును తీసుకొని 20 తులాల బంగారాన్ని దొంగతనం చేశాడు. ఆ చోరీ తర్వాత రాత్రి సమయంలో అందరూ నిద్రలో ఉండగా జడ్చర్లలోనే దిగాడు. అతను హైదరాబాద్ టికెట్ తీసుకున్నాడు. కానీ దొంగతనం తర్వాత జడ్చర్లలోనే బస్సు ఆపేసి దిగిపోయాడు" - చంద్రమోహన్, గోల్కొండ జోన్ డీసీపీ

# కారులో జాలీ ట్రిప్స్‌కి వెళుతున్నారా? - అయితే ఈ జాగ్రత్తలు తీసుకోవాలంటున్న నిపుణులు



వేసవి వచ్చిందంటే అందరిలోనూ సెలవుల సంతోషం అలుముకుంటుంది. కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలనే ఆరాటం పెరిగిపోతుంది. కుటుంబమంతా కలిసి వివిధ ప్రాంతాలను సందర్శించేందుకు అనేక మంది ప్రణాళికలు వేసుకుంటారు. మరికొందరు స్నేహితులతో కలిసి జాలీ ట్రిప్పులకు వెళ్లేందుకు వెంపర్లాడుతుంటారు. మానసిక ఆనందం కోసం కొత్త ప్రదేశాలను అన్వేషిస్తూ ఉంటారు. వేసవిలో సరదాగా తిరగాలనే కోరిక అందరికీ ఉన్నా ప్రమాదాల సమస్యే లేకుండా జాగ్రత్త పడటం చాలా ప్రధానం. ఎండల తీవ్రత కారణంగా మన వాహనాలు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి. విశాలమైన రహదారులపై రయ్? మంటూ వాహనాలను పరుగులు పెట్టించే సరదాలో ప్రమాదాల బారిన పడుతున్న అనేక ఘటనలను ఎప్పటికప్పుడు చూస్తున్నాము. గత సంవత్సరం ఏప్రిల్, మే నెలల్లో కేవలం భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పరిధిలోనే మొత్తం 106 రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఈ ఘటనల్లో 46 మంది మృత్యువాత పడ్డారు. 93 మంది గాయపడ్డారు. ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని పోలీసు అధికారులు వెల్లడిస్తున్నారు. వాహనాల కండీషన్?ను పరిశీలించుకోవాలి : వాహనదారులు కచ్చితంగా వాహనాల కండిషన్?ను సరిచూసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్?రాజ్ పేర్కొన్నారు. సామర్థ్యానికి మించి ప్రయాణాలు, అతి వేగంతో ప్రయాణాలు మానుకోవాలని ఆయన సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయాల్లో అతివేగంగా వాహనాలను నడపడం లాంటివి మానుకోవాలని తెలిపారు. వేసవితాకిడి కారణంగా వాహనాల్లో సాంకేతిక లోపాలు తలెత్తి ప్రమాదాలు సంభవిస్తాయని అన్నారు. వీటి పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రయాణాలు సాగించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులు సూచించిన స్పాట్స్? వద్ద జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్లవారీగా అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు."వాహనదారులు కచ్చితంగా వాహనాల కండిషన్‌ను సరి చూసుకోవాలి. సామర్థ్యానికి మించి ప్రయాణాలు, అతి వేగంతో వాహనాలు నడపటం వంటివి మానుకోవాలి. ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయాల్లో అతివేగంగా వాహనాలను నడపడం లాంటివి మానుకోవాలి. వేసవితాకిడి కారణంగా వాహనాల్లో సాంకేతిక లోపాలు తలెత్తి ప్రమాదాలు సంభవిస్తాయి. వీటి పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రయాణాలు సాగించాలి. పోలీసులు సూచించిన స్పాట్స్? వద్ద జాగ్రత్తలు పాటించాలి. ఈ మేరకు పోలీస్ స్టేషన్లవారీగా అవగాహన కల్పిస్తున్నాం" - రోహిత్?రాజ్, ఎస్పీ, భద్రాద్రి కొత్తగూడెంఈ జాగ్రత్తలు తప్పనిసరి కారులో దూర ప్రాంతాలకు వెళ్లే ముందు అందులో ఇంజిన్ ఆయిల్, బ్రేక్ ఆయిల్, కూలెంట్ ఆయిల్‌ను సరి చూసుకోవాలి. కారు టైర్లలో గాలి సరిపడా ఉండేలా జాగ్రత్తలు వహించాలి. ఇంజిన్ విపరీతంగా వేడెక్కకుండా ఉండేందుకు వాహనాన్ని నిర్ణీత వేగంలోనే నడపాలి.

## తెలంగాణ భవిష్యత్ కాపాడటమే కేసీఆర్ లక్ష్యం : మాజీ మంత్రి జీవన్ రెడ్డి



సిరిసిల్ల : కుట్రలు, కుతంత్రాలతో పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తెలంగాణ భవిష్యత్‌ను కాపాడటమే కేసీఆర్ లక్ష్యమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సిరిసిల్ల బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలం గాణస మాచారంఇటీవల జరిగిన జగిత్యాల సభ తెలంగాణ సమాజానికి దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పోవాలే కేసీఆర్ రావాలేనని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు యావ త్ తెలంగాణ ప్రజలకు జీవధార అని వెల్లడించారు. హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంప పెట్టు అని వివరించారు. కేసీఆర్, హరీష్‌రావు, అధికారులను కేసులో ఇరికించాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయని అన్నారు. ప్రతి రోజు రేవంత్ రెడ్డికి కలలో కేసీఆర్ కనపడుతున్నాడని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమ్మెను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు : కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి .దేవీప్రసాద్

హైదరాబాద్ : రాష్ట్రప్రభుత్వ దుర్మార్గ విధానాల ఫలితంగా అన్ని వర్గాలు రోడ్ల పైకి వస్తున్నాయని కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి .దేవీ ప్రసాద్ పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆర్టీసీ కార్మికులు నుంచి సమ్మె ప్రారంభిస్తే వాటిని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతుందని గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆరో పించారు.ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని కేసీఆర్ హయంలో ఆగస్టు 2023 లో గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారని, నాడు ఎన్నికల కోడ్ రావడంతో నిర్ణయం అపాయింటెడ్ డే రాలేదని తెలిపారు. మొత్తం 32 డిమాండ్ల పై ఆర్టీసీ కార్మికులు సమ్మె నోటిస్ ఇస్తే ఆర్టీసీ యాజమాన్యం చర్చలకు పిలువలేదని ఆరోపించారు. ఆర్టీసీ బస్సులకు నైపుణ్యం లేని డ్రైవర్లను తాత్కాలికంగా నియమించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.నిన్న తాత్కాలిక డ్రైవర్ నిర్వాహకంతో 38 మంది ప్రయాణికులు గాయ పడ్డారని వివరించారు. తాండూరు లో పోలీసులు జారీ చేసిన హెచ్చరిక దుర్మార్గంగా ఉందని , సీఎం జిల్లాలో



పోలీసులు ఎమెర్జెన్సీ రోజులను గుర్తుకు తెస్తున్నారని వెల్లడించారు. సమ్మె పై బీజేపీ గోడ మీద పిల్లి వాటాన్ని ప్రదర్శిస్తోందని దుయ్యబట్టారు.ఆర్టీసీ సమ్మె వెనక హరీష్ రావు ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీష్ రావు ఆర్టీసీ కార్మికులకే కాదు. సమస్యల్లో ఉన్న వారి ఎవరికైనా మద్దతు ఇస్తారని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ అమలు చేసింది కేసీఆర్ మాత్రమేనని వెల్లడించారు. కాళేశ్వరం ఘోష్ కమిషన్ నివేదిక పై హై కోర్టు తీర్పు తో ప్రభుత్వానికి కను విప్పు కావాలని సూచిం చారు.ఘోష్ కమిషన్ రిపోర్ట్ నేపథ్యంలో ఇరిగేషన్ ఇంజినీర్ల పై క్రమశిక్షణ చర్యలకు ఇచ్చిన చేశారు.

## కాళేశ్వరం కేసు విషయంలో హై కోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు : మాజీ మంత్రి తలసాని


హైదరాబాద్ : కాళేశ్వరం కేసు హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మా ట్లాడారు.మేధా పర్వతం లాంటి కేసీఆర్‌పై ఉమ్మేస్తే తిరిగి కాంగ్రెస్ నాయకుల పైనే పడిందని వివర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో నీళ్లు , నిధులు, నియామకాల ట్యాగ్ లైన్ తో తెలంగాణ ఉద్యమాన్ని నడిపి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్అని పేర్కొన్నారు.వచ్చిన తెలంగాణలో రైతులు సంతోషంగా ఉండాలని



ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం నిర్మించారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక బ్యారేజ్ మేడిగడ్డ . కాళేశ్వరం అంటే 100 కంపోనెట్లని, అందులో మేడిగడ్డ బ్యారేజ్ ఒకటని అన్నారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగిపోతే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి లక్ష కోట్ల అవినీతి అంటూ తమ పై దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. మేడిగడ్డలో కుంగిన రెండు పిల్లర్లను రిపేర్ చేస్తామని ఎల్అండ్‌టీ ముందుకు వస్తే బెదిరించారని తెలిపారు . మేడిగడ్డ కుంగినప్పుడు ఆగమేఘాల మీద వచ్చిన ఎన్డీఎస్ఏ , ఎస్ఎల్‌బీసీ కుంగి 8 మంది చని పోతే ఎందుకు రాలేదని ప్రశ్ని ంచారు. తెలంగాణ సమాచారంకాళేశ్వరం ప్రాజెక్టు ద్వా రా లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యం వచ్చిం ది.వచ్చిన ధాన్యం చూసి కేంద్రమే ఆశ్చ ర్యపోయింది.ఆఖరికి వరి కొనలేమని కేంద్రం చేతులెత్తేసిందని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డికి పరిపాలన చేత కాదని, అన్ని వర్గాల వారు ప్రభుత్వం పై కోపంతో ఉన్నారని వెల్లడి ంచారు.ఆర్టీసీని ప్రైవేట్ పరం చేసే దిశగా కుట్రల సంస్థను ప్రైవేట్ పరం చేసే దిశగా కు ట్రలు చేస్తున్నదని శ్రీనివాస్‌యాదవ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్ హయంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలపై కేబినెట్‌లో కోల్పోయిందని తెలిపారు.

## నగరంలో ఒక్కసారిగా మారిన వాతావరణం.. ఆకాశం మేఘావృతం..

హైదరాబాద్ : హైదరాబాద్ మహా నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇవాళ మధ్యాహ్నం రెండు గంటల వరకు తీవ్రమైన ఎండలు దంచి కొట్టగా.. ఆ తర్వాత ఉన్నట్టుండి వాతావరణం చేంజ్ అయ్యింది. ప్రస్తుతం ఆకాశం మేఘావృతమై ఉంది. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. హైదరాబాద్, కామారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో రానున్న 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.నగరంలో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, ఉరుములతో కూడిన వర్షాలు కురవొచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో ద్రోణి, క్యూము లోనింబస్ మేఘాల ప్రభావం నెలకొందని



వాతావరణశాఖ వెల్లడించింది. శుక్రవారం నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. అదేవిధంగా రాష్ట్రంలో రానున్న మూడు రో జుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నది.

## కేసీఆర్ చిత్రపటానికి కాళేశ్వరం జలాలతో అభిషేకం



గన్నేరువరం : కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం డి 8 కెనాల్ వద్ద కాళేశ్వర జలాలతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి సురేష్ అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ వల్లే గన్నేరువరం మండలం కాళేశ్వర జలాలతో సస్య శ్యావలమైందన్నారు.తెలంగాణ సమాచారంమండలంలో 2వేల ఎకరాల సాగు నుంచి 17వేల ఎకరాల సాగు పెరిగిందని, 15 లక్షలు పలికే భూముల ధరలు రూ. 50 లక్షలు పెరిగిందని తెలిపారు. ఎర్రటి ఎండాకాలంలో కూడా కాలువ ద్వారా నీళ్లు అందడానికి గులాబీ జెండా కారణమన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, కుతంత్రాలపై ధర్మం గెలిచిందని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎగవేతలు తప్ప రైతులకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వంపై అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

## తెలంగాణ వ్యాప్తంగా రెండో రోజు కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె

హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతున్నది. తమ న్యాయమైన హక్కుల కోసం ఉద్యమిస్తున్న ఆర్టీసీ కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతున్నది. పోలీసుల పహారాలో బస్సుకో కానిస్టేబుల్‌ను పెట్టి బలవంతంగా నడు పాలని చూస్తున్నది. అయిన చెక్కు చెదరని ఆర్టీసీ కార్మికులు తెల్లవారుజాము నుంచే బ స్సుల వద్దకు చేరి ఒక్క బస్సును కదలనీయ డం లేదు. పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసినా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.



ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు లేక పోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రజలను ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారు. తప్పని సరి పరిస్థితుల్లో ప్రయాణికులు అధిక ధరలు చెల్లించ ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది.తెలంగాణ సమాచారంమెదక్ ఆర్టీసీ డిపో నుంచి తెల్లవారుజామున బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ప్రయత్నం చేయగా కార్మికులు అడ్డుకోవడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. గురువారం తెల్లవారుజామున ఆర్టీసీ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య బస్సులు నడిపేందుకు డిపో నుంచి బస్టాండ్ వరకు బస్సులు తీసుకురాగా కార్మికులు సమాచారం తెలుసుకొని భారీ సంఖ్యలో చేరుకొని అడ్డుకున్నారు. ఆర్టీసీ బస్సులను అడ్డుకోవడంతో పోలీసులు కార్మికులను బల వంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9 తొమ్మిది డిపోల్లో 600 వందల బస్సులు నిలిచిపోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సమ్మె కొనసాగుతున్నది. కామరెడ్డి జిల్లాలో ఆర్టీసీ కార్మికుల టెంట్‌ను పోలీసులు తొలగించడంతో వివాదం చోటు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా రెండో రోజు బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి.

## వడగళ్ల వాన బీభత్సం, మరో రెండు రోజులు ఈ జిల్లాలకు తాజా హెచ్చరిక..

హైదరాబాద్ :తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణ పరి స్థితులు నెలకున్నాయి. ఒక వైపు వడగాల్పులు కొన సాగుతుంటే.. మరో వైపు వడగళ్ల వానలు కురుస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్షాల తో రైతులకు నష్టం వాటిల్లింది. ఇటు ఏపీలో వడగాల్పుల పైన విపత్తుల నిర్వహణ శాఖ తాజాగా హెచ్చరికలు జారీ చేసింది. ఇక.. తెలంగాణలో పలు జిల్లాల్లో రానున్న రెండు రోజులు మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతా వరణ శాఖ తాజాగా అలర్ట్ ఇచ్చింది.రెండు తెలుగు రాష్ట్రాల్లో వాతావరణంలో అనూ హ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్రం లో ఇవాళ, రేపు తేలికపాటి నుంచి మో స్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వా తావరణ శాఖ తెలిపింది. ద్రోణి, క్యూ ్యములో నింబస్ మేఘాల ప్రభావంతో రాష్ట్రంలో అక్కడక్కడా వర్షాలు పడతాయి. ఈ సమ యంలో గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగ ంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఇవాళ ములుగు, భద్రాద్రి, ఖమ్మం, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాలకు వర్ష సూచన ఉందని అంచనావేసింది. కాగా.. తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు వడగళ్ల వాన తీవ్ర బీభత్సాన్ని సృష్టి ంచాయి. ముఖ్యంగా తెలంగాణలోని ములుగు, ఏపీలోని నంద్యాల జిల్లాలో కురిసిన వానకు సామాన్య ప్రజలతో పాటు రైతాంగం తీవ్రంగా నష్టపోయింది.వర్షాల వేళ తాజా హెచ్చరికలుములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపో యింది. ఈదురు గాలులతో కూడిన



వడగళ్ల వర్షం జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాల్లో భారీగా వడగళ్ల వాన కురిసింది. గాలుల ధాటికి పలు గ్రామాల్లో ఇళ్లపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి. ప్రజలు భయంభ్రాంతులకు గురయ్యారు. ఏటూరు నాగారం – కమలాపూర్ మార్గంలో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. నంద్యాల జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. గాలి వాన ధాటికి వందల ఎకరాల్లో అరటి తోటలు నేలకొరిగాయి. కోతకు సిద్ధంగా ఉన్న పంట నేలపాలు కావడంతో రైతులు భారీగా నష్టపోయారు. రుద్రవరం మండలంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆకస్మిక వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నేలకూలిన విద్యుత్ తీగలు, స్తంభాలతో అత్యంత జాగ్రత్తగా ఉండాలని.. వాటిని తాకవద్దని అధికారులు సూచించారు. రాబోయే కొన్ని గంటల్లో మళ్లీ వర్ష సూచన ఉన్నందున సూచించారు.

## గ్రామంలో ఐస్‌క్రీమ్ అమ్మితే రూ.5 వేలు జరిమానా




పోతంగల్ : తమ గ్రామంలో నాసిరకం ఐస్‌క్రీమ్ అమ్మితే జరిమానా విధిస్తామని గ్రామస్తులు, గ్రామ సర్పంచ్ హెచ్చరించారు. ఈమేరకు నిజామాబాద్ జిల్లా పోతంగల్ హంగర్గ గ్రామానికి వెళ్లే ప్రధాన కూడలి వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.సర్పంచ్ ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ బయటి నుంచి వచ్చే తోపుడు బండ్లలో నాణ్యత లేని, రంగు,రసాయనాలు కలిపిన ఐస్‌క్రీమ్‌లు అమ్ముతున్నారని వీటి వల్ల పిల్లలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.5 వేల జరిమానా విధిస్తామని అన్నారు. దీంతో పాటు నాసిరకం చిప్స్ ప్యాకెట్ అమ్మవద్దని, జంక్‌ఫుడ్స్ నిషిద్ధమని తెలిపారు .అనంతరం శివాజీ చౌక్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు.

## ప్రభుత్వ మొండి వైఖరి.. పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న ఆర్టీసీ డ్రైవర్



వరంగల్ : ఆర్టీసీ డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరికి నిరసనగా వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యా యత్నానికి పాల్పడడం తీవ్ర సంచలనం కలిగించింది.

నిన్నటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె దిగిన ఆర్టీసీ కార్మికులు రెండోరోజు అన్ని ఆర్టీసీ డిపోల ఎదుట మహా ధర్నాకు పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా గురువారం నర్సంపేట డిపో ఎదుట ధర్నాలో పాల్గొన్న డ్రైవర్ కోలా రమేశ్‌గౌడ్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటి ంచుకున్నాడు. సహచర కార్మికులు వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పివేసి తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

## హైదరాబాద్ నడిబొడ్డున సీక్రెట్ వ్యూ పాయింట్.. సన్ రైజ్, సన్ సెట్ ఇక్కడినుంచి చూస్తే ఫుల్ కిక్కు..

హైదరాబాద్ :హైదరాబాద్ వాసులు నిత్యం ఉద్యోగాలు, ఉపాధి అంటూ ఉరుకులు, పరుగుల జీవితం గడుపుతారు. అటు విద్యార్థులు సైతం స్కూళ్లు, కాలేజీలు అంటూ బిజీగా ఉంటారు. ఈ క్రమంలో కాస్త సమయం దొరికినా సిని మాలకు, టూర్ లకు ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. ఇక కొంతమంది నగరం నుంచి కేవ లం సన్ రైజ్, సన్ సెట్ చూసేందుకు ఇతర రాష్ట్రాలకు కూడా వెళ్తుంటారు. మరి కొంతమంది దగ్గర్లోని ఉస్మాన్ సాగర్, ఉస్సేన్ సాగర్ తీర ప్రాంతానికి వెళ్తారు. నిజానికి హైదరాబాద్ లో



సూర్యాస్తమయం, సూర్యోదయం విజువల్స్ చాలా అద్భుతంగా ఉంటాయి. ఇక్కడి ప్రత్యేకమైన వాతావరణం కారణంగా క్షుణ్ణంగా గమనించిన వారికే ఆ అనుభూతి కలుగుతుంది.అయితే హైదరాబాద్ లోని సూర్యోదయం, సూర్యాస్తమయం చూసేందుకు ఎక్కడికో ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన పనిలేదు. ఇప్పుడు హైదరాబాద్ నడిబొడ్డునే అందరినీ ఆశ్చ ర్యంరిచేలా ఓ సీక్రెట్ వ్యూ పాయింట్ బయటపడింది. ఆ వ్యూ పాయింట్ చాలా మందికి తెలియదు. కానీ మీరు ఇక్కడికి చేరుకుంటే చాలు భాగ్యనగరంలోని అద్భుతమైన సూర్యాస్తమయం, సూర్యోదయంను తనివితీరా ఆస్వాధించొచ్చు. అలాగే హైదరాబాద్ సిటీ మొత్తం మీ కళ్ల ముందు కనిపిస్తుంది. ఈ వ్యూ పాయింట్ ఎక్కడో లేదు.. హైదరాబాద్ నడిబ ఇక్కడికి చేరుకోవడం కూడా ఈజీనే. .బంజారాహిల్స్ రోడ్ 12, ఎంఎల్ఏ కాలనీకి దగ్గర్లో ఉన్న ఈ వ్యూ పాయింట్ ను స్థానికులు హుడా హైట్స్ వ్యూ పాయింట్ అని పిల ుస్తున్నారు. సూర్యోదయం, సూర్యాస్తమయం చూసేందుకు అలా సులభంగా ఇక్కడకు చేరుకోవచ్చు. ఈ ప్రాంతాన్ని హైదరాబాద్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ అభివృద్ధి చేసింది. అలాగే ఈ ప్రాంతం ఎత్తులో ఉంటుంది. అందువల్ల ఈ ప్రాంతాన్ని హుడా హైట్స్ వ్యూ పాయింట్ అని పిలుస్తుంటారు.

## స్టార్ హీరోయిన్‌తో కలిసి కెమెరాకు చిక్కిన క్రికెటర్




ఐపీఎల్ 2026 సీజన్లో అదరగొడుతున్న పంజాబ్ కింగ్స్ స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్, మైదానంలోనే కాకుండా వ్యక్తిగత జీవితంలోనూ వార్తల్లో నిలుస్తున్నాడు. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో జరగబోయే తదుపరి మ్యాచ్ కోసం పంజాబ్ ఢిల్లీ చేరుకుంది. ఈ క్రమంలో ఢిల్లీ ఎయిర్‌పోర్టులో అర్ష్‌దీప్ సింగ్ తన గర్ల్‌ఫ్రెండ్, ప్రముఖ నటి సమ్రీన్ కౌర్‌తో కలిసి కెమెరాకు చిక్కారు. వీరిద్దరూ చేతిలో చేయి వేసుకుని నడుస్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో జట్టు సభ్యులతో కలిసి అర్ష్‌దీప్ సింగ్ కనిపించినప్పుడు ఆయన వెంట సమ్రీన్ కౌర్ కూడా ఉన్నారు. అర్ష్‌దీప్ టీమ్ ట్రావెల్ కిట్‌లో ఉండగా.. సమ్రీన్ వైట్ టాప్, జీన్స్ ధరించి స్టైలిష్‌గా కనిపించారు. అంతకుముందు ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా సమ్రీన్ కౌర్ వాంఖడే స్టేడియం గ్యాలరీలో కనిపించి సందడి చేశారు. హిందీ, పంజాబీ మ్యూజిక్ వీడియోలు, సినిమాల ద్వారా సమ్రీన్ కౌర్ ఇప్పటికే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పంజాబ్ జట్టులో కీలక ఆటగాడిగా.. మైదానంలో అర్ష్‌దీప్ సింగ్ ప్రదర్శన విషయానికొస్తే.. ముంబై ఇండియన్స్‌పై అద్భుతంగా రాణించాడు. 4 ఓవర్లలో కేవలం 22 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో ఇప్పటివరకు 6 మ్యాచ్‌లు ఆడిన అర్ష్‌దీప్ సింగ్ మొత్తం 6 వికెట్లు సాధించాడు. పంజాబ్ కింగ్స్ బౌలింగ్ విభాగంలో కీలకమైన డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా అర్ష్‌దీప్ సింగ్ జట్టుకు వెన్నుముకగా నిలుస్తున్నాడు. మరోవైపు పంజాబ్ కింగ్స్ జట్టు ఈ సీజన్‌లో అప్రతిహత విజయాలతో దూసుకుపోతోంది. ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో ఐదు విజయాలు నమోదు చేసి, పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. వర్షం కారణంగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరగాల్సిన మ్యాచ్ రద్దు కావడంతో ఒక పాయింట్‌ను పంచుకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం ఐపీఎల్ 2026లో ఓటమి ఎరుగని ఏకైక జట్టుగా పంజాబ్ కింగ్స్ రికార్డు సృష్టించింది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో, రికీ పాంటింగ్ కోచింగ్‌లో పంజాబ్ కింగ్స్ ఓ బలమైన శక్తిగా ఎదిగింది. ప్రభ్‌సిమ్రాన్ సింగ్, ప్రియాన్ష్ ఆర్య, కూపర్ కానోలీ వంటి యువ ఆటగాళ్లు నిలకడగా రాణిస్తుండటంతో జట్టుపై భారీ అంచనాలు ఉన్నాయి.

## రోహిత్ నన్ను క్షమించు.. అందుకే వరల్డ్‌కప్ జట్టులోకి తీసుకోలే



భారత కెప్టెన్‌గా రోహిత్ శర్మ వన్డే ప్రపంచకప్ అందని ద్రాక్షలా మిగిలింది. మూడేళ్ల క్రితం జట్టును ఫైనల్ చేర్చినా కప్ అందించలేకపోయాడు. అయితే.. 2011లోనే హిట్‌మ్యాన్‌కు వరల్డ్ కప్ విజేతగా నిలిచే అవకాశం వచ్చింది. కానీ, ఒకే ఒక కారణంతో అతడికి అవకాశం చేజారిందని మాజీ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ అంటున్నాడు. 2011లో అతడు సూపర్ ఫామ్‌లో ఉన్నప్పటికీ వన్డే ప్రపంచకప్ స్క్వాడ్‌కు ఎంపిక చేయనందుకు తనను క్షమించాలని రోహిత్‌ను శ్రీకాంత్ అడిగాడు. తాజాగా ది వీక్ అనే పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో అప్పుడు రోహిత్‌ను పక్కన పెట్టేయడానికి గల కారణం వెల్లడించాడు. తన కెప్టెన్సీలో భారత్‌కు టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ కట్టబెట్టిన రోహిత్ శర్మ వన్డే ప్రపంచకప్ మాత్రం ముద్దాడలేదు. అయితే.. మనోడికి 2011లో స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో చోటు దక్కకపోవడమే అందుకు కారణం. అవును.. ఆ ఏడాది మంచి ఫామ్‌లో ఉన్న రోహిత్‌ను సెలెక్టర్లు మెగా టోర్నీకి తీసుకోలేదు. అందుకు బలమైన కారణమే ఉందంటున్నాడు అప్పటి సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్.

'రోహిత్ 2011 వన్డే ప్రపంచకప్ ఆడలేపోయాడు. రోహిత్‌ను ఎంపిక చేయనందుకు నేను చాలా బాధ పడ్డాను. ఇదే విషయం 2020లో అతడితో చెప్పి నన్ను క్షమించాలని అడిగాను. అయితే.. ఉద్దేశపూర్వకంగా రోహిత్‌ను 2011 ప్రపంచకప్‌లో పక్కన పెట్టలేదు. అప్పుడు జట్టులో ఎక్కువ మంది ఆల్‌రౌండర్లు ఉండాలనుకున్నాం. అందుకే అతడికి అవకాశం దక్కలేదు' అని శ్రీకాంత్ వెల్లడించాడు. ఎంఎస్ ధోనీ సారథ్యంలోని భారత జట్టు 2011లో స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచకప్‌ను కొల్లగొట్టింది. ఈ మెగా టోర్నీకి ముందు రోహిత్ 1,200 రన్స్‌తో రేసులో నిలిచాడు. కానీ, రోహిత్ పేరు లేకపోవడానికి కారణం ఆల్‌రౌండర్లకు ప్రాధాన్యం ఇవ్వడమేనని శ్రీకాంత్ తెలిపాడు.

'1983 వరల్డ్ కప్ స్క్వాడ్ మాదిరిగా ఆల్‌రౌండర్లతో నిండిన స్క్వాడ్ కావాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. కాబట్టి మేము అదే వ్యూహాన్ని అనుసరించాం. మా నమ్మకం నిజ మైంది. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన యువరాజ్ బ్యాటుతో, బంతితో మెరిశాడు. సెహ్వాగ్, సచిన్, రైనా కొన్ని ఓవర్లు వేశారు. యూసుఫ్ పఠాన్ సైతం బౌలింగ్ చేశా డు. అందుకే.. రోహిత్‌ను పక్కన పెట్టాల్సి వచ్చింది' అని శ్రీకాంత్ వివరించాడు. భారత్‌కు తొలి వరల్డ్‌కప్ అందించిన కపిల్ డెవిల్స్ బృందంలోని రోజర్ బిన్నీ, కపిల్, శ్రీకాం త్, సయ్యద్ కిర్మాణీ, సునీల్ గవాస్కర్ సైతం బౌలింగ్ చేసిన పంచుకున్నాడు.

## అదిగో ఇదిగో అంటూ దాటవేత : జూఖ పుణ్యకాలం గడిచిపోద్ది



ఈ ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ పరిస్థితి అధ్వాన్నం. ఏదీ కలిసి రావట్లేదు. ఇప్పటికే ఆడిన ఆరు మ్యాచ్ లల్లో నాలుగింట్లో ఓడింది. నాలుగు పాయింట్లతో ఏడో స్థానంలో కొనసాగుతోంది. వరుసగా రెండు మ్యాచ్ లల్లో విజయాలు సాధించి గాడినపడిందనుకునే లోపే సన్ రైజర్స్ హైదరాబాద్ రూపంలో భారీ అడ్డంకి ఎదురొచ్చింది. దీన్ని అధిగమించలేక చతికిలపడిందా మోస్ట్ సక్సెస్ ఫుల్ టీమ్. ఈ పరిణామాల మధ్య నేడు ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్ ఆడబోతోంది. ఈ సాయంత్రం 7:30 గంటలకు మ్యాచ్. వాంఖెడే స్టేడియం దీనికి వేదిక. ఈ రెండు జట్ల పరిస్థితీ అంతంతమాత్రమే. ముంబై ఇండియన్స్ లో రోహిత్ శర్మ ఆడట్లేదు. గాయం కారణంగా తప్పుకొన్నాడు. మొన్నటి మ్యాచ్ లో కూడా అందుబాటులో లేడు. నేడు జరిగే మ్యాచ్ లోనూ అతను ఆడేది అనుమానమే. అతని స్థానంలో విల్ జాక్స్ ఆడే అవకాశం ఉంది. అటు చెన్నై సూపర్ కింగ్స్ కు కూడా ధోనీ కూడా అందుబాటులో ఉండట్లేదు. అదిగో ఇదిగో అంటూ ప్రతి మ్యాచ్ కూ దాటవేస్తోన్నాడు. ఇప్పటికే చెన్నై సూపర్ కింగ్స్ యంగ్ స్టార్ బ్యాటర్ ఆయుష్ మాత్రే దూరం అయ్యాడు. చెన్నై జట్టులో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ ఇతనొక్కడే. హామ్‌స్ట్రింగ్ గాయంతో ఈ టోర్నమెంట్ నుంచి తప్పుకొన్నాడు. మొదట్లో మూడు వారాల పాటు అందుబాటులో ఉండ బోడని భావించినప్పటికీ.. అది రివర్స్ అయింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న మహేంద్ర సింగ్ ధోనీ రికవరీ సైతం చాలా టైమ్ తీసుకుంటోంది. అతను ఆడటంపై అనిశ్చితి నెలకొంది. చెన్నైలో ప్రీసీజన్ సెషన్స్ లో కాలి పిక్క కండరాల గాయం కారణంగా ఈ 44 ఏళ్ల ఆటగాడు సీజన్‌లో తొలి ఆరు మ్యాచ్‌లకు దూర మయ్యాడు. ఇటీవల నెట్స్‌లో బ్యాటింగ్, వికెట్ కీపింగ్ చేస్తూ కనిపించడంతో అతని పునరాగమనంపై ఆశలు చిగురించాయి. అయినప్పటికీ ధోనీ విషయంలో సీఎస్కే ఆచితూచి వ్యవహరిస్తోంది. మ్యాచ్‌కు ముందు తుది నిర్ణయం తీసుకుంటామని బౌలింగ్ కోచ్ ఎరిక్ సిమన్స్ తెలిపారు. ధోని పూర్తి ఫిట్ నెస్ తో ఉన్నాడా లేదా అనే దానిపై అనిశ్చితి ఉందని తేల్చి చెప్పారు. ధోని కోలుకుంటున్నారని కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ధృవీకరించినా, అతని పునరాగమనంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. ధోనీ నెమ్మదిగా కోలుకుంటున్నాడని. ఎప్పుడు ఆడతాడనేది తెలియదని పేర్కొననాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో ఇప్పటివరకు పెద్దగా రాణించింది లేదు. అందు మ్యాచ్‌లలో రెండు విజయాలు సాధించింది. పేలవమైన ఆరంభం తర్వాత కోలుకుంటున్నప్పటికీ, మాజీ కెప్టెన్ ధోని అనుభవం, నాయకత్వ లేమి జట్టుకు స్పష్టంగా కనిపిస్తోంది.

## డీలా పడ్డ ఢిల్లీ కేపిటల్స్ చేతికి బ్రహ్మాస్త్రం.. ఓటముల వేళ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో వరుస ఓటములకు గురవుతోంది టైటిల్ హాట్ ఫేవరెట్.. ఢిల్లీ కేపిటల్స్. ఇప్పటి వరకు ఆడిన ఆరు మ్యాచ్ లల్లో మూడింట్లో నెగ్గింది. ప్రస్తుతం ఆరు పాయింట్లతో టేబుల్ లో అయిదో స్థానంలో నిలిచింది. ఈ నెల 26వ తేదీన బలమైన పంజాబ్ కింగ్స్ తో తలపడబోతోంది. ఢిల్లీ దీనికి వేదిక. డబుల్ హెడ్డర్స్ లో భాగంగా శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు మ్యాచ్ జరుగనుంది.

ఈ పరిస్థితుల్లో గుడ్ న్యూస్ అందిందా జటుకు. ఇన్నాళ్లూ మ్యాచ్ లకు దూరమైన ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ జట్టుకు అందుబాటులోకి రానున్నాడు. భుజం, మోచేతి గాయాల నుంచి పూర్తిగా కోలుకున్నాడు. దీంతో అతనికి క్రికెట్ ఆస్ట్రేలియా నుంచి గ్రీన్‌సి గ్నల్ లభించింది. శుక్రవారం నాటికి అతను భారత్ కు చేరుకుంటాడు. జట్టుతో కలుస్తాడని తెలుస్తోంది. శనివారం జరిగే మ్యాచ్ లో ఆడేది అనుమానమే. మే 1న రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌కు ఆడటం దాదాపుగా ఖయమైనట్టే. అతని పునరాగమనం జట్టులో ఆశలు రేకెత్తిస్తోంది. 36 ఏళ్ల మిచెల్ స్టార్క్ గాయం కారణంగా జనవరి చివరి వారం నుండి దూరంగా ఉంటోన్నాడు. బిగ్ బాష్ లో క్యాచ్ అందుకునే ప్రయత్నంలో కింద పడ్డాడు. అతని భుజం పక్కకు జారింది. మోచేతికీ గాయాలయ్యాయి. దీంతో మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. అంతకుముందు యాషెస్ సిరీస్ లో స్టార్క్ అద్భుతంగా రాణించాడు. అయిదు టెస్టుల్లో 150కి పైగా ఓవర్లు బౌలింగ్ చేసి, 20 కంటే తక్కువ సగటుతో 31 వికెట్లు పడగొట్టాడు. సిరీస్‌లో టాప్ ప్లేయర్‌గా నిలిచాడు.

సిడ్నీ సిక్సర్స్ తరఫున అయిదు బిగ్ బాష్ మ్యాచ్‌లు ఆడాడు స్టార్క్. ఫిబ్రవరిలో అతని గాయం తిరగబెట్టింది. దీంతో ఐపీఎల్ అరంగేట్రం ఆలస్యమైంది. ప్రారంభ మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. స్టార్క్ ఈ వారం భారత్‌కు రావచ్చని తెలుస్తోంది. ఢిల్లీ కేపిటల్స్ తదుపరి రెండు మ్యాచ్‌లు.. ఏప్రిల్ 25న పంజాబ్ కింగ్స్, 27న ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చు. మే 1న రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆడతాడని భావిస్తోన్నారు. ముఖేష్ కుమార్, లుంగి ఎన్గిడి, టీ నటరాజన్ తో కూడిన ఢిల్లీ పేస్ అటాకింగ్.. స్టార్క్ రాకతో మరింత పదునెక్కుతుంది.

## మాత్రే పోయే.. మధ్వాల్ వచ్చే.. చెన్నై పుంజుకునేనా..



పంతొమ్మిదో సీజన్ ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడిన మాజీ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ స్క్వాడ్‌లో కీలక మార్పు చేసింది. మూడో స్థానంలో దంచేసిన 18 ఏళ్ల ఆయుశ్ మాత్రే గాయంతో టోర్నీకి దూరమవ్వడంతో అతడి స్థానంలో డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌ను తీసుకుంది. యువ పేసర్ ఆకాశ్ మధ్వాల్‌ను చెన్నై తమ స్క్వాడ్‌లోకి ఆహ్వానించింది. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా సీఎస్కే యాజమాన్యం వెల్లడించింది. ఐపీఎల్ 19వ సీజన్‌లో తడబడుతున్న చెన్నై సూపర్ కింగ్స్ బౌలింగ్ యూనిట్‌ను పటిష్టం చేసుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో కాలి కండరాల నొప్పితో మైదానం వీడి.. జట్టుకు దూరమైన ఆయుశ్ మాత్రే స్థానాన్ని ఆకాశ్ మధ్వాల్‌తో భర్తీ చేసింది. మాత్రే సైతం గాయపడిన వేళ.. అతడి బదులు పేస్ సంచలనమైన మధ్వాల్‌ను స్క్వాడ్‌లో చేర్చుకుంది సీఎస్కే. ఇప్పటి వరకూ ఐపీఎల్‌లో 17 మ్యాచ్‌ల అనుభవమున్న మధ్వాల్ 23 వికెట్లు పడగొట్టాడు. డెత్ ఓవర్ స్పెషలిస్ట్ అయిన ఈ స్పీడ్‌స్టర్ 2023 ఎలిమినేటర్‌లో 5/5తో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. కుడి చేతివాటం పేసరైన మధ్వాల్‌కు సీఎస్కే రూ.30 లక్షలు చెల్లించనుంది. పద్దెనిమిదో సీజన్ వేలంలో రూ.1.20 కోట్లకు ఈ కుర్ర పేసర్‌ను రాజస్థాన్ రాయల్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. రెండే రెండు విజయాలతో సీజన్ ఆరంభానికి ముందే నాథన్ ఎల్లిస్ దూరమవ్వగా.. ఈమధ్యే సీనియర్ ఖలీల్ అహ్మద్ గాయంతో వైదొలిగాడు. దాంతో, చెన్నై బౌలింగ్ భారమంతా యువ పేసర్ అన్షుల్ కాంభోజ్ మోస్తున్నాడు. ఇప్పుడు మధ్వాల్ రాకతో గైక్వాడ్ సేన బౌలింగ్ దళం పటిష్టంగా కనిపిస్తోంది. స్పిన్ యూనిట్‌లో నూర్ అహ్మద్ అద్భుతంగా రాణిస్తున్నాడు. కానీ, బ్యాటింగ్ దళం వైఫల్యం చెన్నై విజయావకాశాల్ని దెబ్బతీస్తోంది. ఫలితంగా ఆడిన ఆరు మ్యాచుల్లో ఆ జట్టు రెండే రెండు విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడింది. గురువారం వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్‌తో చెన్నై తలపడనుంది. అట్టడుగు ఉన్న రెండు జట్లు విజయంతో ముందంజ ఉన్నాయి.


## బంగారం ధరలు




manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890

MANEPALLY DIGITAL GOLD APP
Google play | App Store

GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,53,550 | 10gms |
| 22 kt | ₹ | 1,42,350 | 10gms |
| SILVER | ₹ | 2,69,900 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888


## నేనేమి చేశాను పాపం..



రాజస్థాన్ రాయల్స్‌తో బుధవారం జరిగిన లో-స్కోర్ మ్యాచ్‌లో ఓటమి.. లక్నో సూపర్ జెయింట్స్ ను విమర్శల పాలు చేస్తోంది. తొలత బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్ నిర్దేశించిన 160 పరుగులను కూడా అందుకోలేకపోవడం పట్ల ఆ జట్టు ట్రోలింగ్స్ కు గురి అవుతోంది. పైగా కోట్ల రూపాయలు పెట్టిన కెప్టెన్ రిషభ్ పంత్, ఎయిడెన్ మార్క్ రమ్ డకౌట్ కావడం, మయాంక్ యాదవ్ వికెట్ లెస్ గా మిగలడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 160 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో.. ఎల్ఎస్జీ 18 ఓవర్లలో 119 పరుగులకే ఆలౌట్ అయింది. పవర్‌ప్లేలోనే ఆయుష్ బదోని, రిషభ్ పంత్, ఎయిడెన్ మార్క్ రమ్ డకౌట్ కావడంతో జట్టు పరాజయానికి బాటలు వేసింది. ఈ ఓటమిపై లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చాడు. జట్టు బ్యాటింగ్ వైఖరిపై అసహనం వ్యక్తం చేశాడు. ఇది ఆ జట్టుకు వరుసగా నాలుగో ఓటమి. బౌలర్లు చేసిన కృషిని బ్యాటర్లు వృథా చేశారని, తాను కూడా ఇందుకు మినహాయింపు కాదని తేల్చి చెప్పాడు. ఈ ఓటమిని గురించి వివరించడం కష్టమని, తన వద్ద ఎటువంటి మాటల్లేవని పంత్ పేర్కొన్నాడు. బ్యాటింగ్ తమను కలవరపెడుతోందని అంగీకరించాడు. దీనికి తగిన సమాధానాలు ఏమిటనేది త్వరగా కనుగొనాల్సిన అవసరం ఉందని చెప్పాడు. ఈ ఓటమి నుంచి తప్పించుకోవడానికి తాను ఎటువంటి సాకులు చెప్పట్లేదని, నిజాయితీగా పరాజయాన్ని అంగీకరిస్తున్నానని వ్యాఖ్యానించాడు. బౌలర్లు అద్భుతంగా రాణించినా బ్యాటింగ్ లోపాలు ఉన్నాయని పేర్కొన్నాడు. తమకు ఫైర్‌పవర్ ఉన్నా ఆత్మవిశ్వాసం లేదని చెప్పాడు. రిషభ్ పంత్, ఎయిడెన్ మార్క్ రమ్, ఆయుష్ బదోని ఓటమి ఖాయమైంది.

## శ్రీలంక బోర్డుపై కేసు వెనక్కి.. ఆర్సీబీ పేసర్ నిర్ణయానికి కారణమిదే..




ఐపీఎల్-19లో ఆడేందుకు అనుమతించని శ్రీలంక బోర్డును కోర్టుకు ఈడ్చిన పేసర్ నువాన్ తుషార మనసు మార్చుకున్నాడు. తమ దేశ బోర్డుపై పెట్టని కేసును అతడు వాపస్ తీసుకున్నాడు. ఐపీఎల్ కోసం తనకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వనుందుకు కోర్టును ఆశ్రయించిన తుషార గురువారం కేసు వెనక్కి తీసుకునట్టు ప్రకటించాడు. కొలంబో జిల్లా కోర్టు అతడి అభ్యర్థనను స్వీకరించింది. దాంతో, గత కొన్ని రోజులుగా వార్తల్లో నిలిచిన కేసు ముగిసినట్టైంది.

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో నువాన్ తుషార రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(=జదీ)కు ఆడాల్సి ఉంది. మినీ వేలంలో రూ.1.60 కోట్లకు అతడిని కొన్న ఆర్సీబీ తమ బౌలింగ్ అస్త్రం అవుతాడని భావించింది. కానీ, అనూహ్యంగా.. ఈ స్పీడ్‌స్టర్‌కు సొంత బోర్డైన శ్రీలంక క్రికెట్ నుంచి అనుమతి లభించలేదు. కొత్తగా ప్రవేశ పెట్టిన ఫిట్‌నెస్ టెస్టులో తుషార విఫలమయ్యాడు. ముఖ్యంగా 2 కిలోమీటర్ల పరుగులో ఈ పేసర్ తేలిపోయాడు. దాంతో, ఐపీఎల్ ఆడేందుకు అతడికి ఎన్ఓసీ లభించలేదు. తనకు ఎన్ఓసీ నిరాకరించిన బోర్డు సంగతి కోర్టులోనే తేల్చుకోవాలనుకున్నాడు తుషార. అందుకని కొలంబో జిల్లా కోర్టులో లంక బోర్డుపై కేసు వేశాడు. అయినా బోర్డు మాత్రం తాము నిర్దేశించిన ఫిట్‌నెస్ ప్రమాణాలు అందుకున్నవాళ్లకే ఎన్ఓసీ ఇచ్చామని కోర్టుకు విన్నవించింది. అయితే.. ఐపీఎల్ మొదలై నెల దగ్గరపడినందున.. కోర్టు కేసుతో లాభం లేదని తుషార భావించాడు. ఈమధ్యే సొంత బోర్డును కోర్డుకు ఈడ్చి తప్పు చేశానని భావించిన తుషార క్షమాపణలు చెప్పాడు.

గత విచారణ సమయంలో అతడు కేసు వెనక్కి తీసుకోవాలని నిర్ణయించుకున్నట్టు తన న్యాయ బృందం ద్వారా కోర్టుకు తెలియజేశాడు. కొలంబో జిల్లా కోర్టు తుషార బృందం విజ్ఞప్తిని సంతోషంగా స్వీకరించింది.

దాంతో.. లంక బోర్డుకు పెద్ద ఊరట లభించింది.

## ముంబైకి బిగ్ బూస్ట్- సీఎస్కే మ్యాచ్ కు స్టార్ ఆల్ రౌండర్ ఎంట్రీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ భారీ అంచనాలకు బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ జట్టు వాటిని అందుకోవడంలో దారుణంగా విఫలమవుతోంది. ఇప్పటివరకూ ఆరు మ్యాచ్ లు ఆడితే నాలుగు మ్యాచ్ లు ఓడి, రెండు గెలిచింది. జట్టులో ఎంతో మంది స్టార్లు ఉన్నా అవసరానికి ఒక్కరూ పనికి రావట్లేదు. అడపాదడపా మెరుపులు తప్ప నిలకడైన ప్రదర్శన లేదు. దీంతో ముంబై ఇండియన్స్ ఇప్పుడు ఐపీఎల్ పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో ఇవాళ చెన్నైతో జరిగే మ్యాచ్ కు సిద్ధమవుతున్న ముంబైకి ఓ భారీ గుడ్ న్యూస్ అందింది. ముందస్తు ఒప్పందాల కారణంగా ఐపీఎల్ ఆరంభ మ్యాచ్ లకు దూరమైన ఇంగ్లండ్ స్టార్ ఆల్ రౌండర్ విల్ జేక్స్ ముంబై ఇండియన్స్ కు అందుబాటులోకి వచ్చాడు. అతను జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడని ముంబై ఘనంగా ప్రకటించుకుంది.

ముందస్తు ఒప్పందాలు పూర్తి చేసుకున్న విల్ జాక్స్ సీఎస్కే మ్యాచ్‌కు ముందు జట్టులో చేరాడని ముంబై ఇండియన్స్ తమ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా ధృవీకరించింది. ఇంగ్లాండ్‌తో అత్యంత బిజీగా ఉన్న అంతర్జాతీయ షెడ్యూల్ కారణంగా ఎక్కువ విరామం కోరడంతో, జాక్స్ ఐపీఎల్ 2026 ప్రారంభంలో జట్టులో చేరలేదు.

జేక్స్ రాకతో ముంబై జట్టుకు ఒక నాణ్యమైన బ్యాటింగ్ ఎంపిక తోడవుతుంది. అంతేకాకుండా, మ్యాచ్‌లను బట్టి ఉపయోగించుకోగల పార్ట్-టైమ్ ఆఫ్-స్పిన్ కూడా అందుబాటులో ఉంటాడు. జాక్స్ టాప్ ఆర్డర్‌లో పలు స్థానాల్లో బ్యాటింగ్ చేయగలడు. అలాగే గతంలో పవర్‌ప్లే సమయంలో దూకుడుగా ఆడే బౌలర్‌గా పనికొచ్చాడు. అతని ఆఫ్-స్పిన్, ముఖ్యంగా ఎడమచేతి వాటం బ్యాటర్లకు పరీక్షే. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు, జాక్స్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు.

శుక్రవారం,
ఏప్రిల్ 24, 2026

జాతీయ తెలుగు దినపత్రిక
తెహెల్కా
ప్రతి వార్త సంచలనం



## నా వయస్సు మగాళ్లకే నా ప్రాధాన్యం.. ప్రియాంకా చోప్రాలా కుర్రాళ్లను ఇష్టపడను : రాఖీ సావంత్ కామెంట్స్



బాలీవుడ్ ఫైర్ బ్రాండ్‌గా పేరున్న రాఖీ సావంత్ ఓ ఇంటర్వ్యూలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే రెండు పెళ్లిళ్లు చేసుకుని, విడాకులు తీసుకున్న ఆమె.. మూడో పెళ్లి గురించి మాట్లాడుతూ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంకా చోప్రాపై సెటైర్లు వేసింది. ప్రియాంకా చోప్రా తనకంటే వయసులో చాలా చిన్నవాడైన నిక్ జోనాస్‌ను పెళ్లి చేసుకోవడాన్ని ఉద్దేశించి రాఖీ వ్యంగ్య వ్యాఖ్యలు చేసింది.నా వయస్సులో సగం వయస్సున్న కుర్రాళ్లను ఇష్టపడేందుకు తానేమీ ప్రియాంకా చోప్రాను కాదని రాఖీ సావత్ ఆమె వ్యక్తిగత జీవితం గురించి కామెంట్ చేసింది. ఆ వెంటనే ప్రియాంకా చోప్రా అందాన్ని పొగిడింది. ప్రియాంకా చోప్రా వయస్సు పెద్దగా కనిపించదని, ఆమె యువతిలా ఉంటుందని వ్యాఖ్యానించింది. చూడటానికి నిక్ జొనాస్ కంటే ప్రియాంకా చోప్రానే చిన్నదానిలా కనిపిస్తుందని పేర్కొన్నది.తన వెంట 16, 17, 18 ఏళ్ల వయస్సున్న కుర్రాళ్లు పడుతుంటారని, కానీ ఆ వయస్సు కుర్రాళ్లు తనకు నచ్చరని రాఖీ సావంత్ చెప్పింది. కుర్రాడిని బుట్టలో వేసుకొని పెళ్లి చేసుకోవడానికి నేనేమీ ప్రియాంకా చోప్రాని కాదని వ్యాఖ్యానించింది. తాను తన వయస్సు మగవాళ్లనే ఇష్టపడతానని చెప్పింది. కాగా రాఖీ సావంత్ కామెంట్స్ ఇప్పుడు దుమారం రేపుతున్నాయి.

# అల్లు అర్జున్ లోకేశ్ కనగరాజ్ '23'కు భారీ హైప్... మేలోనే షూటింగ్ ప్రారంభం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న 'రాకా' చిత్రంతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా, ఆయన తదుపరి ప్రాజెక్ట్‌గా స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్‌తో సినిమా చేయబోతున్నారనే వార్తలు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. 'ఏఏ23' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందనున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై తాజాగా రచయిత రత్న కుమార్ కీలక విషయాలు వెల్లడించడం ఆసక్తిని మరింత పెంచింది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మే రెండో వారంలో షూటింగ్ ప్రారంభం అయ్యే



అవకాశముందని సమాచారం. రత్న కుమార్ మాట్లాడుతూ, ఈ సినిమా కథ గ్లోబల్ ఆడియన్స్‌ను మెప్పించే స్థాయిలో ఉంటుందని తెలిపారు.ఈ మూవీ స్టోరీ అంతర్జాతీయ ప్రేక్షకులకు కూడా నచ్చుతుంది. కేవలం నటీనటులు లేదా సెట్స్ వల్ల కాదు... కథలోనే ఆ స్థాయి ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్ట్ కోసం దాదాపు మూడు వారాల పాటు లోతైన చర్చలు జరిగాయని, అల్లు అర్జున్‌తో జరిగిన మీటింగ్స్ తమ టీంకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయని రత్న కుమార్ వెల్లడించారు. మే రెండో వారం నుంచి పనులు మరింత వేగం అందుకుంటాయని చెప్పారు. ఈ యాక్షన్ థ్రిల్లర్ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. అనౌన్స్‌మెంట్ వీడియోతోనే ఈ సినిమా ఇప్పటికే మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్‌ను హీరోయిన్‌గా తీసుకుంటారనే ప్రచారం బలంగా వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ మూవీ థీమ్‌కు సంబంధించిన కంటెంట్ సోషల్ మీడియాలో ఇప్పటికే ట్రెండ్ అవుతోంది. ఒక్క థీమ్ సాంగ్‌తోనే ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షల సంఖ్యలో రీల్స్ క్రియేట్ కావడం విశేషం. అల్లు అర్జున్ – – లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఏఏ23'పై రోజు రోజుకు అంచనాలు పెరగుతున్నాయి. గ్లోబల్ స్థాయిలో ఆకట్టుకునే కథతో వస్తున్న ఈ ప్రాజెక్ట్ టాలీవుడ్‌కు మరో మైలు అన్నది ఆసక్తికరంగా మారింది.

## 'డార్లింగ్' రీ-రిలీజ్‌తో బాక్సాఫీస్‌కు ఊపిరి... మరోసారి ప్రూవ్ అయిన ప్రభాస్ స్టామినా

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద గత కొన్నాళ్లుగా నెలకొన్న సైలెన్స్‌ను రెబెల్ స్టార్ ప్రభాస్ మరోసారి చెరిపేస్తున్నారు. భారీ సినిమాల హవాతో థియేటర్లు వెలవెలబోతున్న సమయంలో, ఇటీవల వచ్చిన చిన్న సినిమాలు కొంత ఊంటనిచ్చినా... పూర్తి స్థాయిలో ఊపు మాత్రం రాలేదు. ఈ క్రమంలో అడివి శేష్ నటించిన 'డెకాయిట్' చిత్రం మంచి ప్లానింగ్, ప్రమోషన్లతో బ్రేక్ ఈవెన్ సాధించి థియేటర్లకు కొంత ఊపిరి పోసింది. అయితే ఆ సినిమా రన్ ముగిసే సరికి మళ్లీ డల్ పరిస్థితి నెలకొంటుందనుకున్న సమయంలో... 'డార్లింగ్' రీ-రిలీజ్ రూపంలో బాక్సాఫీస్‌కు కొత్త జోష్ వచ్చింది .ప్రభాస్ కెరీర్‌లో క్లాసిక్‌గా నిలిచిన డార్లింగ్ సినిమా రీ-రిలీజ్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. కేవలం అడ్వాన్స్




బుకింగ్స్ ద్వారానే రూ.3 కోట్లకు పైగా వసూలు రావడం విశేషం. ఇది ప్రభాస్ క్రేజ్‌కు నిదర్శనంగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ప్రధాన నగరాల్లో థియేటర్లు హౌస్ ఫుల్ బోర్డులతో కళకళలాడుతున్నాయి. అభిమానులే కాకుండా సాధారణ ప్రేక్షకులు కూడా వింటేజ్ ప్రభాస్‌ను మళ్లీ బిగ్ స్క్రీన్‌పై చూడటానికి ఆసక్తి చూపిస్తున్నారు.
దర్శకుడు ఎ.కరుణాకరన్ తెరకెక్కించిన ఈ క్లాసిక్ లవ్ స్టోరీకి మాస్ ఆడియన్స్ నుంచి కూడా మంచి స్పందన రావడం విశేషం. ఈ వీకెండ్ వరకు 'డార్లింగ్' జోరు కొనసాగుతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పెద్ద సినిమాలు లేకపోయిన సమయంలో ఈ రీ-రిలీజ్ బాక్సాఫీస్‌కు మంచి బూస్ట్ ఇచ్చిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇటీవల విడుదలైన ది రాజాసాబ్ చిత్రం ఆశించిన ఫలితం ఇవ్వకపోయినా... 'డార్లింగ్' రీ-రిలీజ్‌తో ప్రభాస్ మరోసారి తన స్టార్డమ్‌ను నిరూపించుకున్నట్లు కనిపిస్తోంది. మొత్తానికి సరైన కంటెంట్ లేక బాక్సాఫీస్ స్తబ్దంగా ఉన్న సమయంలో, ఒక రీ-రిలీజ్ సినిమా కూడా థియేటర్లకు జీవం పోయగలదని 'డార్లింగ్' చేసింది.

## నేను చూసినవి బయటపెడితే కాపురాలు కూలిపోతాయి ... గీతామాధురి సంచలన వ్యాఖ్యలు

తెలుగు సినీ సంగీత ప్రపంచంలో తన స్వరంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ గాయని గీతా మాధురి మరోసారి వార్తల్లో నిలిచారు. పాటలతోనే కాదు, టీవీ షోలతో, సోషల్ మీడియాలో తన యాక్టివ్‌నెస్‌తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆమె... తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. గీతామాధురి ఇటీవల గాయకుడు నోయెల్ నిర్వహిస్తున్న యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ ఇంటర్వ్యూకి సంబంధించిన ప్రోమో విడుదల కాగా, అందులో ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.ప్రోమోలో గీతామాధురి మాట్లాడుతూ...నేను ఎప్పుడో ఒక రోజు కాఫీ షాప్‌కి వెళ్తాను. ఆ రోజే ఏదో ఒక ప్రేమ జంట



అక్కడికి వస్తుంది. నేను వెళ్లినప్పుడే ఎవరో ఒకరు దొరుకుతారు. ఇలా చాలా మంది నాకు కనిపించారు" అంటూ నవ్వుతూ చెప్పారు. అయితే ఈ విషయంపై ఆమె చేసిన మరో కామెంట్ సంచలనం సృష్టించింది.నేను చూసిన వాటి గురించి నోరు తెరిస్తే కాపురాలు కూలి పోతాయి అంటూ గీతామాధురి చెప్పడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది .గీతామాధురి చెప్పిన ఆ జంటలు ఎవరు? వారు టాలీవుడ్‌కు చెందినవారా? లేక ఆమె వ్యక్తిగత పరిచయాల్లో ఉన్నవారా? అనే విషయంపై నెటిజన్లు చర్చలు మొదలుపెట్టారు. అయితే ఈ అంశంపై పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే పూర్తి ఎపిసోడ్ విడుదలయ్యే వరకు వేచి చూడాల్సిందే.ఇక గీతామాధురి కెరీర్ విషయానికి వస్తే... ఒకవైపు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, మరోవైపు పాటలు, టీవీ షోలతో బిజీగా గడుపుతున్నారు. నందు భార్యగా, ఇద్దరు పిల్లల తల్లిగా కుటుంబాన్ని చూసుకుంటూనే తన కెరీర్‌ను బ్యాలెన్స్ చేసుకుంటున్నారు. సాధారణంగా నవ్వుతూ, సరదాగా ఉండే గీతామాధురి... ఈసారి చేసిన వ్యాఖ్యలు మాత్రం పెద్ద చర్చకు దారి తీశాయి. పూర్తి ఇంటర్వ్యూ విడుదలైతే వచ్చే అవకాశం ఉంది.

# హిట్స్ కోసం ఎదురుచూస్తున్న శ్రీలీల... వరుస ఫ్లాప్స్‌తో కెరీర్‌పై సందిగ్ధం..

కన్నడ సినిమాలతో కెరీర్ ప్రారంభించి, టాలీవుడ్‌లో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన శ్రీలీల ప్రస్తుతం తన కెరీర్‌లో కీలక దశను ఎదుర్కొంటోంది. ప్రారంభంలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని టాప్ హీరోయిన్ రేసులోకి వచ్చిన ఆమె... ఇప్పుడు మాత్రం వరుస ఫలితాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'పెళ్లి సందడి' సినిమాతో శ్రీలీల టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా... ఆమెకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. మొదటి సినిమా ఫ్లాప్ అయినా కూడా, ఇండస్ట్రీలో ఆమెకు వరుస అవకాశాలు రావడం విశేషం.రవితేజ సరసన నటించిన 'ధమాకా' సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో శ్రీలీల కెరీర్ ఒక్కసారిగా టర్న్ అయింది. ఆ విజయంతో ఆమె టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. వరుసగా అరడజను సినిమాలు ఆమె చేతిలో పడగా, కొన్నింటి ఫలితాలు నిరాశపరిచాయి. గత కొన్ని



సంవత్సరాలుగా శ్రీలీల వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, పెద్ద హిట్ మాత్రం ఆమెకు దక్కలేదు. 'పుష్ప 2'లో చేసిన ప్రత్యేక డాన్స్ నంబర్‌తో ఇతర భాషల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఆమెకు తమిళ, హిందీ ఇండస్ట్రీల్లో అవకాశాలు కూడా వచ్చాయి.తమిళంలో చేసిన 'పరాశక్తి' సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. దీంతో అక్కడ ఆమెకు ఆశించిన గుర్తింపు రాలేదు. ఇక హిందీలో అనురాగ్ బసు దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఆలస్యం అవుతుండటం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇటీవల వచ్చిన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో పవన్ కళ్యాణ్ సరసన నటించినా... సినిమాలో ఆమె పాత్రకు పెద్దగా గుర్తింపు రాలేదు. అదే సమయంలో గత ఏడాది వచ్చిన సినిమాలు కూడా కమర్షియల్‌గా పెద్ద విజయాలను అందుకోలేకపోయాయి. ప్రస్తుతం తెలుగులో పెద్దగా ప్రాజెక్టులు లేకపోవడంతో, శ్రీలీల తన భవిష్యత్తును బాలీవుడ్ సినిమాపైనే ఆధారపెట్టినట్టు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఓ సినిమాలో ఆమెకు అవకాశం వచ్చిందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సంవత్సరం శ్రీలీల కెరీర్‌కు అత్యంత కీలకం. కనీసం ఒకటి రెండు హిట్స్ రేసులోకి రావచ్చని అంటున్నారు.

## గ్యాంగ్‌స్టర్‌ను హీరోలా చూపిస్తారా? 'లారెన్స్ ఆఫ్ పంజాబ్' సిరీస్‌పై కాంగ్రెస్ ఎంపీ ఆగ్రహం



ఇండియన్ మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న 'లారెన్స్ ఆఫ్ పంజాబ్' అనే డాక్యుమెంటరీ సిరీస్‌పై పంజాబ్‌లో రాజకీయ దుమారం రేగుతోంది. ఈ వెబ్ సిరీస్‌ను నిషేధించాలని డిమాండ్ చేస్తూ పంజాబ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, లుధియానా ఎంపీ అమరీందర్ సింగ్ రాజా పంజాబ్, హర్యానా హైకోర్టులో పిల్ దాఖలు చేసినట్లు తెలుస్తుంది. ఈ సిరీస్ నేరస్తుడిని హీరోగా చిత్రీకరిస్తోందని, ఇది పంజాబ్ యువతపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాజా వారింగ్ మాట్లాడుతూ.. తన ప్రాణస్నేహితుడు, ప్రముఖ గాయకుడు సిద్ధూ మూసేవాలాను బిష్ణోయ్ గ్యాంగ్ పొట్టన బెట్టుకుందని గుర్తుచేసుకున్నారు. అటువంటి ఘాతకానికి పాల్పడిన గ్యాంగ్‌స్టర్‌పై డాక్యుమెంటరీ తీయడం బాధితుల కుటుంబాలను అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. పంజాబ్ అంటే భగత్ సింగ్ వంటి వీరులు, రైతులు, సైనికుల పురిటిగడ్డ అని, గ్యాంగ్‌స్టర్ల అడ్డా కాదని ఆయన స్పష్టం చేశారు. నేరాలను గ్లామరైజ్ చేస్తూ రూపొందించిన ఇటువంటి కంటెంట్ సమాజానికి ప్రమాదకరమని, ఏప్రిల్ 27న జీ5 (వవ5) ఓటీటీలో విడుదల కానున్న ఈ సిరీస్‌ను వెంటనే అడ్డుకోవాలని ఆయన కోరారు. మరోవైపు, ఈ సిరీస్ పట్ల పంజాబ్ పోలీసులు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తూ సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు.

## 'గవర్నర్'గా రాబోతున్న మనోజ్ బాజ్‌పేయి.. ఫస్ట్ లుక్ విడుదల




జాతీయ అవార్డు గ్రహీత, బాలీవుడ్ నటుడు మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం గవర్నర్: ద సైలెంట్ సేవియర్ ఈ సినిమాకు చిన్మయ్ దీపక్ మాండ్లేకర్ దర్శకత్వం వహిస్తుండగా ప్రముఖ నిర్మాత విపుల్ అమృత్ లాల్ షా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. నేడు మనోజ్ బాజ్‌పేయి పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ ఘనంగా విడుదల చేసింది. నేడు భారతదేశం ప్రపంచ వేదికపై ఒక శక్తివంతమైన దేశంగా వెలుగొందుతోంది అంటే, దాని వెనుక ఒక అజ్ఞాత వీరుడు ప్రాణాలకు తెగించి చేసిన అలుపెరుగని పోరాటం. చరిత్ర పుటల్లో మరుగున పడిపోయిన ఆ అద్భుత యోధుడి గాథను వెండితెరపై ఆవిష్కరిస్తూ తెరకెక్కిన చిత్రమే గవర్నర్: ద సైలెంట్ సేవియర్ అంటూ చిత్ర బృందం ఈ పోస్టర్‌ను పంచుకుంది.
మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో నటిస్తుండగా, అదా శర్మ, మధు, నోషాద్ మహమ్మద్ కుంజు, పరితోష్ సాండ్ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి అమిత్ త్రివేది స్వరాలు సమకూరుస్తుండగా, దిగ్గజ కవి జావేద్ అందిస్తున్నారు.

## మూడేళ్లుగా ఒక్క చిత్రం విడుదల చేయని సాయి ధరమ్ తేజ్.. 'సంబరాల ఏటి గట్టు'తో భారీ ప్లాన్



మెగా హీరో సాయి ధరమ్ తేజ్ 'విరూపాక్ష' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత సుదీర్ఘ విరామం తీసుకున్న విషయం తెలిసిందే. బైక్ ప్రమాదం అనంతరం పూర్తిగా కోలుకోవడానికి, శారీరకంగా మళ్లీ ఫిట్ అవ్వడానికి తేజ్ కొంత కాలం సినిమాలకు దూరంగా ఉన్నాడు. ఇప్పుడు ఆ గ్యాప్‌కు ముగింపు పలుకుతూ బాక్సాఫీస్ వద్ద మళ్లీ తన సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాడు. ప్రస్తుతం తేజ్ తన కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న సంబరాల ఏటి గట్టు చిత్ర షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. దాదాపు ఏడాది కాలంగా నిర్మాణంలో ఉన్న ఈ సినిమాకు ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడు. కథ, పాత్ర, ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రతి అంశంలోనూ తేజ్ కష్టపడుతున్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి.ఈ చిత్రం విడుదల తర్వాతే తన తదుపరి ప్రాజెక్టులను ప్రారంభించాలని తేజ్ ప్లాన్ చేస్తున్నాడు. దీంతో ఈ సినిమా ఆయన కెరీర్‌లో కీలక మలుపు కావొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక అభిమానులను మరింత ఉత్సాహపరిచే విషయం ఏంటంటే... తేజ్ చేతిలో ఇప్పటికే పలు క్రేజీ ప్రాజెక్టులు సిద్ధంగా ఉన్నాయి. దర్శకుడు సుజీత్‌తో పాటు సందీప్‌తో కూడా కొత్త సినిమాలు చేయనున్నట్లు సమాచారం. వీటితో పాటు మరో రెండు ప్రాజెక్టులు కూడా చర్చల దశలో ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. 'సంబరాల ఏటి గట్టు' విడుదలైన వెంటనే ఈ కొత్త సినిమాలపై అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశముంది. దీని ద్వారా తేజ్ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించే ప్లాన్‌లో ఉన్నట్టు స్పష్టమవుతోంది.మూడేళ్లుగా తన కొత్త సినిమాల కోసం గుడ్ న్యూస్ చెప్పినట్టే.

## కుబేరుడితో రావణుడి యుద్ధం.. 'రామాయణం'లో నితీష్ తివారీ మాస్టర్ ప్లాన్



బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ దర్శకత్వంలో రణబీర్ కపూర్ హీరోగా రూపుదిద్దుకుంటున్న అత్యంత భారీ బడ్జెట్ చిత్రం 'రామాయణం' గురించి ఒక సంచలన వార్త ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా రామాయణం కథ అనగానే శ్రీరాముడి బాల్యం లేదా జననంతో మొదలవుతుందని మనందరికీ తెలుసు, కానీ ఈ చిత్రంలో దర్శకుడు నితీష్ తివారీ సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో రావణుడిగా నటిస్తున్న కన్నడ సూపర్ స్టార్ యష్ పవర్‌ఫుల్ ఎంట్రీతో, రావణ-కుబేర యుద్ధంతో ప్రారంభం కాబోతుందని తెలుస్తుంది. తన సోదరుడైన కుబేరుడిపై దాడి చేసి, స్వర్ణ లంకను మరియు పుష్పక విమానాన్ని రావణుడు స్వాధీనం చేసుకునే ఘట్టాన్ని అత్యంత భారీ స్థాయిలో వెండితెరపై చూపించబోతున్నట్లు సమాచారం. భారతీయ సినీ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా సుమారు 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రత్యేక స్క్రీనింగ్‌లో ప్రదర్శించిన 20 నిమిషాల ఫుటేజీ చూసిన విశ్లేషకులు, ముఖ్యంగా లంకా నగరం మరియు రావణుడి యుద్ధ సన్నివేశాల్లోని ఎఫీశ హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. రావణుడి శక్తిని, ప్రతాపాన్ని చూపే ఈ విజువల్ ముందుకు రానుంది.

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR,
EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com